


KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 269 సోమవారం 28 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar


# కూటమి పార్టీల మధ్య సమన్వయం ఉండాలి

- కూటమిలో సమన్వయమే స్థానిక ఎన్నికల్లో విజయానికి కీలకం
- స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా విశాఖలో ఎన్డీఏ సమన్వయ సమావేశం
- గ్రామస్థాయి నుంచి కలిసికట్టుగా పనిచేయాలని నేతలకు దిశానిర్దేశం
- అనుకూలమైన అభ్యర్థులను గుర్తించాలని సమావేశంలో కీలక నిర్ణయం
- టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, ప్రజాప్రతినిధులు హాజరు



అమరావతి

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి కార్యాచరణను ముమ్మరం చేసింది. క్షేత్రస్థాయిలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల మధ్య సమన్వయం సాధించి, సమష్టిగా ముందుకు సాగేందుకు అవసరమైన వ్యూహాలపై చర్చించేందుకు విశాఖలో కీలక సమావేశం జరిగింది. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన నగరంలోని టీడీపీ జోనల్ కార్యాలయంలో ఈ భేటీని నిర్వహిం చారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కూటమి పార్టీల శ్రేణుల మధ్య సమన్వయమే విజయానికి అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ఎన్నికలు ఎప్పుడు ప్రకటించినా ఎదుర్కొనేందుకు- మిగతా3లో

## ఆర్టీఐ పరిధి నుంచి 'లా అండ్ ఆర్డర్' శాఖకు మినహాయింపు..

- విజయ్ సర్కార్ సంచలన నిర్ణయం
- తమిళనాడులో కీలకమైన పబ్లిక్ (లా అండ్ ఆర్డర్) విభాగానికి ఆర్టీఐ నుంచి మినహాయింపు
- ఇంటెలిజెన్స్, భద్రతా సంస్థగా వర్గీకరిస్తూ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్
- సీఎం విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం ఈ వివాదాస్పద నిర్ణయం తీసుకుంది
- మత ఘర్షణలు, కస్టడీ మరణాల సమాచారంపై ఇకపై గోప్యత



## 'మేక్ ఇన్ ఇండియా'తో వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి సాధించాలి

- చిప్స్ నుంచి ఆయుధాల వరకు.. ఇక్కడే తయారు చేయగలిగితే బయట కొనడం ఎందుకు?: రాజ్‌నాథ్ సింగ్
- భవిష్యత్ యుద్ధాలు టెక్నాలజీ ఆధారితంగానే ఉంటాయన్న రాజ్‌నాథ్
- 5వ తరం యుద్ధాలకు భారత్ సిద్ధమవుతోందన్న రక్షణ మంత్రి
- రక్షణ రంగంలో కీలకమైన నిర్మాణాత్మక సంస్కరణలు చేపట్టామని వెల్లడి




# గ్రామీణాభివృద్ధి పథకాలకు పెద్దపీట

- ఈ నెల 29న రామాపురంలో చంద్రబాబు, పవన్ పర్యటన
- ఈ నెల 29న 'పల్లె పండుగ 3.0' కార్యక్రమం ప్రారంభం
- నెల్లూరు జిల్లా రామాపురంలో సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్ పర్యటన
- గ్రామాల అభివృద్ధి కోసం రూ.10 వేల కోట్ల నిధులు కేటాయింపు
- పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే
- సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పిలుపు



అమరావతి

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'పల్లె పండుగ 3.0' కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ నెల 29న నెల్లూరు జిల్లా, ఉదయగిరి నియోజకవర్గంలోని రామాపురంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. వీరి పర్యటనతో రామాపురంలో సందడి వాతావరణం నెలకొంది. రాష్ట్రంలోని పల్లెల రూపురేఖలను సమూలంగా మార్చాలనే సంకల్పంతో ఈ కార్యక్రమా న్ని రూపొందించారు. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా రూ.10,000 కోట్ల భారీ బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయించింది. ఈ నిధులతో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడం, పారిశుధ్యం మెరుగుపరచడం, తాగునీటి సౌకర్యం, రహదారుల నిర్మాణం వంటి కీలక పనులను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పంచాయతీ గ్రాంట్లు, గ్రామీణాభివృద్ధి పథకాలకు పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది.
సీఎం, డిప్యూటీ సీఎం పర్యటన నేపథ్యంలో - మిగతా3లో



## భారత రైల్వేలో కొత్త శకం

- దేశంలోనే తొలి ఎల్ఎన్‌జీ రైలును ప్రారంభించిన అమిత్ షా
- దేశంలో తొలిసారిగా పరుగులు తీసిన ఎల్ఎన్‌జీ రైలు
- సబర్మతిలో ప్రారంభించిన కేంద్ర మంత్రి అమిత్ షా
- డీజిల్ వాడకాన్ని 40 శాతం వరకు తగ్గించే టెక్నాలజీ
- భారీగా ఆదా కానున్న ఇంధన ఖర్చు, తగ్గనున్న కాలుష్యం
- ఈ పర్యటనలో రూ.1542 కోట్లకు పైగా రైల్వే ప్రాజెక్టులకు శ్రీకారం

## అల్లకల్లోలంగా సముద్రం అప్పుడే స్విమ్మింగ్ చేయడం నాకిష్టం

- ఎస్ఐఆర్ దుమారం మధ్య రాహుల్ ఎక్స్ పోస్టు
- సీఈసీ తన పదవికి రాజీనామా చేయాలన్న ప్రియాంక గాంధీ
- సీఈసీ ఏకపక్షంగా వ్యవహరించారని విమర్శించిన కపిల్ సిబల్



## హామీలు అమలు చేయాలంటే కొడతారా?

- చంద్రబాబూ.. ఇది ప్రజాస్వామ్యమేనా?
- ఉద్యోగుల పట్ల సర్కారు తీరుపై నిప్పులు చెరిగిన వైఎస్ జగన్
- ఉద్యోగులకు ఐఆర్ లేదు.. పీఆర్సీ లేదు. 5 డీఏలు పెండింగ్.. మొత్తంగా రూ.40 వేల కోట్ల బకాయిలు
- మీరు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం వల్లే ఉద్యోగులురోడ్డెక్కుతున్నారు
- గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు నిరసన తెలపడం తప్పా?
- మహిళలని చూడకుండా గాయపరుస్తారా? ఈడ్చి పడేస్తారా?
- ఆందోళన చేస్తే ఈ రకంగా లాఠీలతో కొడతారా?
- శాంతియుత ఆందోళనలపై దాడులు చేసే అధికారం మీకు ఎవరిచ్చారు?



అమరావతి

ఇచ్చిన హామీలు అమలు చేయాలని అడిగిన ఉద్యోగులపై చంద్రబాబు సర్కార్ పాశవికంగా దాడి చేయడం అమానుష చర్య అని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. 'ఐఆర్ లేదు.. పీఆర్సీ లేదు. మేం పీఆర్సీ చైర్మన్‌ను నియమిస్తే మీరు వెళ్లగొట్టారు. ఉద్యోగులకు హక్కుగా ఇవ్వాల్సిన 5 డీఏలు పెండింగ్. ఉద్యోగులు రోడ్డెక్కితే.. అప్పుడు అందులో రెండు డీఏలు ఇస్తానని ప్రకటించి, అరియర్స్ చెల్లింపునకు కూడా వాయిదాలు పెట్టారు. సరెండర్ లీవ్స్ పెండింగ్. ఉద్యోగులకు పెట్టిన బకాయిలు దాదాపు రూ.40 వేల కోట్లు. ఇవి - మిగతా3లో



## ఉగ్రవాదంపై భారత్ ఉక్కుపాదం

- 2016 సర్జికల్ స్ట్రైక్స్‌ను గుర్తుచేసిన ప్రధాని మోదీ
- 138వ మన్ కీ బాత్ కార్యక్రమం
- 2016 సర్జికల్ స్ట్రైక్స్‌ను ప్రస్తావించిన ప్రధాని మోదీ
- భారత్ జీరో టాలరెన్స్ విధానాన్ని పాటిస్తోందని వెల్లడి
- జనగణనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపు

## ఏపీ వ్యాప్తంగా హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ దాడులు



- రాష్ట్రవ్యాప్తంగా హోటళ్లపై ఆహార భద్రతాధికారుల దాడులు
- నిబంధనల ఉల్లంఘన కారణంగా 25 హోటళ్ల మూసివేత
- మొత్తం 66 సంస్థల్లో తనిఖీలు, 30 చోట్ల కేసులు నమోదు
- మరో 45 హోటళ్లకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు
- లోపాలు సరిదిద్దుకోవాలని యాజమాన్యాలకు స్పష్టమైన ఆదేశాలు

అమరావతి

ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. రాష్ట్రవ్యాప్తంగా ఆహార భద్రతా విభాగం అధికారులు హోటళ్లు, రెస్టారెంట్లపై మెరుపు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో తీవ్రమైన ఉల్లంఘనలు బయటపడటంతో 25 సంస్థలను తక్షణమే మూసివేయించారు. రాష్ట్రంలోని 28 జిల్లాల్లో ఏకకాలంలో 66 హోటళ్లు, ఇతర ఆహార విక్రయశాలల్లో అధికారులు ఈ తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల వివరాలతో కూడిన నివేదికను వైద్యారోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్‌కు అధికారులు సమర్పించారు. వైద్యారోగ్య శాఖ కార్యదర్శి జి. వీరపాం డియన్, ఆహార భద్రతా - మిగతా3లో

## బోయింగ్ విమానాల్లో సాఫ్ట్ వేర్ లోపాలు..

- బోయింగ్ 737 మ్యాక్స్ విమానాల్లో కొత్త సాఫ్ట్‌వేర్ లోపం గుర్తింపు
- భారత్‌లో ఆకాశ ఎయిర్, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన 96 విమానాలపై ప్రభావం
- ల్యాండింగ్ సమయంలో ఆటోమేటెడ్ గైడెన్స్ సిస్టమ్ ఆగిపోయే అవకాశం
- భద్రతకు ముప్పులేదని, శాశ్వత పరిష్కారంపై పనిచేస్తున్నామని తెలిపిన బోయింగ్



# హామీలు అమలు చేయాలంటే కొడతారా?

-మొదటిపేజీ తరువాయి

ఇవ్వాలని అడిగిన గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులపై పోలీసులు లాఠీఛార్జి చేయడం అత్యంత తీవ్రమైన విషయం' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి డిమాండ్లపై ప్రభుత్వం చర్చలు జరపనప్పుడు, ప్రజాస్వామ్యయుతంగా వారి గొంతును వినిపించడం నేరం ఎలా అవుతుందని ప్రశ్నించారు. 'ఆందోళన చేస్తే ఈ రకంగా లాఠీలతో కొడతారా? మహిళలని చూడకుండా గాయపరుస్తారా? ఈడ్చి పడేస్తారా? శాంతియుత ఆందోళనలపై దాడులు చేసే అధికారం మీకు ఎవరిచ్చారు? ధర్నా కోసం వస్తున్న వారిని అడ్డుకుని పోలీస్‌స్టేషన్లలో నిర్బంధించి నరకయాతన పెడతారా? ధర్నా జరగనీయకుండా పెద్ద సంఖ్యలో ఉద్యోగులను అడ్డగోలుగా సస్పెండ్ చేయడం దారుణం కాదా? చంద్రబాబూ.. ఇది ప్రజాస్వామ్యమేనా? రోజురోజుకూ మీ నిరంకుశత్వం పెరిగిపోతోంది? ఉద్యోగులకు వెన్నుపోటు పొడవడమే మీ లక్ష్యం. అధికారం చేతిలో ఉందికదా అని ఏం చేసినా చెల్లుబాటు అవుతుందని అనుకుంటే ఎలా?' అని నిలదీశారు.

గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులే కాదు.. ఇవాళ ఏ ఉద్యోగి అయినా రోడ్డెక్కుతున్నారంటే కారణం మేనిఫెస్టోలో మీరు హామీలు ఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఉద్యోగులందరికీ వెన్నుపోటు పొడవటమే అన్నారు. మీరు అధికారంలోకి వస్తానే ఐఆర్ అన్నారు. పీఆర్సీ అన్నారు. తీరా చూస్తే ఏవీ లేవని ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆదివారం ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఉద్యోగులు ఆందోళన చేస్తున్న సమయంలో మహిళా ఉద్యోగిని పోలీసులు ఈడ్చుకెళ్తున్న ఫొటోను ట్యాగ్ చేశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..

**అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సచివాలయ వ్యవస్థపై కక్ష**

మీరు సీఎం సీట్లోకి వచ్చిన తొలి రోజు నుంచే.. మేం దేశంలో ఎక్కడా లేని విధంగా, పరిపాలనలో విప్లవాత్మక చర్యగా తీసుకొచ్చిన గ్రామ, వార్డు సచివాలయాలపై కక్షగట్టారు. గ్రామ స్థాయిలోనే 540కి పైగా సేవలందించిన, మా మానస పుత్రికలైన గ్రామ, వార్డు సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థ నిర్వీర్యమే లక్ష్యంగా.. ఆ వ్యవస్థలపై నిరంతరం దాడి చేస్తూనే ఉన్నారు. గ్రామ స్వరాజ్యం కనబడకుండా చేసేందుకు కుట్రలు పన్నుతూనే ఉన్నారు. ఒకే నోటిఫికేషన్‌తో దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 1.34 లక్షల శాశ్వత ఉద్యోగాలను, వలంటీర్ల రూపంలో మరో 2.6 లక్షల ఉద్యోగాలను గ్రామ,



వార్డు స్థాయిలో పారదర్శక పాలన కోసం మేం సృష్టించాం. హేతు బద్ధీకరణ పేరుతో మీరు శాశ్వతంగా 30 వేల ఉద్యోగాలకు ఎసరు పెట్టడమే కాకుండా, వలంటీర్లకు మేం ఇచ్చే రూ.5 వేల జీతాన్ని రూ.10 వేలు చేస్తామంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పి, తీరా అధికారంలోకి వచ్చాక వారికీ వెన్నుపోటు పొడిచారు. ఇప్పుడు వలంటీర్లు అందించే సేవలనూ సచివాలయాల ఉద్యోగుల నెత్తిమీద పెట్టి, మోయలేని పని భారాన్ని మోపారు. పారదర్శకతకూ, ఇంటి వద్దకే పాలనకూ తెరదించారు. మీరు పెడుతున్న కష్టాలు, వేధింపులు భరించలేక ఒత్తిడికి గురై కొందరు, బలవన్మరణానికి పాల్పడి మరికొందరు.. ఇలా ఈ రెండున్నరేళ్ల మీ దుర్మార్గ పరిపాలనలో ఏకంగా సుమారు 100 మంది ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారు.

మరి ఇన్ని కష్టాలు పడుతున్నప్పుడు, వారి బాధలు వినాలనే ఉద్దేశం మీకు లేనప్పుడు, వారు శాంతియుత ఆందోళన ద్వారా తమ గొంతు వినిపించాలనుకోవడం తప్పు ఎలా అవుతుంది? ఈ లాఠీఛార్జి ఘటనపై న్యాయ విచారణకు ఆదేశించడమే కాకుండా, ఉద్యోగులకు క్షమాపణ చెప్పండి. వారిపై విధించిన సస్పెన్షన్లను బేషరతుగా ఎత్తివేయండి' అని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు.

**గ్రామ--వార్డు సచివాలయాల వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాం**

ఈ సందర్భంగా గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకు వారి జగనన్నగా నేను హామీ ఇస్తున్నాను. దేవుడి దయ, ప్రజలందరి ఆశీస్సులతో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే గ్రామ-వార్డు సచివాలయాల వ్యవస్థను మునుపటి కంటే మరింత బలోపేతం చేస్తాం. తద్వారా గ్రామ స్వరాజ్యం మూడు పువ్వులు - ఆరుకాయలుగా వర్ధిల్లుతుంది, మాట ఇస్తే, మాటమీద నిలబడే విశ్వసనీయ పాలన మళ్లీ ఉజ్వలిస్తుంది. ఉద్యోగులు తమ బాధ్యతలను గొప్పగా నిర్వర్తించేలా, ప్రజలకు అద్భుతమైన సేవలు మళ్లీ అందేలా, దేశం అంతా మన వైపు చూసేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే రెండున్నరేళ్లు అయిపోయింది. ఇక మిగిలింది రెండున్నరేళ్లు మాత్రమే. కళ్లు మూసుకుంటే ఆ కాలం కూడా ఇట్టే గడిచి పోతుంది. మన అందరి ప్రభుత్వం తప్పక వస్తుంది. తప్పకుండా మీకు న్యాయం జరుగుతుంది.

# కమ్యూనిస్ట్ పార్టీలతో జగన్ ములాఖత్

**నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గత కొద్దిరోజులుగా చోటుచేసుకుంటున్న పరిణామాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జాతీయ రాజకీయ వ్యూహంలో వస్తున్న మార్పులను స్పష్టంగా సూచిస్తున్నాయి. ఓడిపోయాక కూడా జగన్ రెడ్డి విధానాలను, శైలిని అత్యంత తీవ్రస్థాయిలో విమర్శిస్తూ వచ్చిన సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ, అనూహ్యంగా నేరుగా తాడేపల్లిలోని జగన్ నివాసానికి వెళ్లడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. తమ పార్టీ నిర్వహించే సదస్సుకు హాజరు కావాలంటూ జగన్‌ను ఆయన ఆహ్వానించడం కేవలం ఒక సాధారణ మర్యాదపూర్వక భేటీ ఎంతమాత్రమూ కాదు.గతంలో సీపీఐ జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో ఎన్నో కీలక సదస్సులు, చర్చా కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ, వైఎస్సార్‌సీపీని , జగన్ రెడ్డిని ఏనాడూ భాగస్వామ్యంగా ఆహ్వానించిన దాఖలాలు లేవు. అలాంటిది ఇప్పుడు రాత్రికి రాత్రే సీపీఐ వైఖరిలో ఈ మార్పు రావడానికి వెనుక జాతీయ స్థాయి ఇండియా కూటమి అగ్రనేతల స్పష్టమైన సూచనలు ఉన్నాయనేది బహిరంగ రహస్యం. జాతీయ స్థాయిలో బీజేపీకి వ్యతిరేకంగా ప్రాంతీయ పార్టీలను ఏకం చేసే క్రమంలో, ఏపీలో వైఎస్సార్‌సీపీని మెల్లగా కాంగ్రెస్ నాయకత్వంలోని కూటమి వైపునకు తిప్పుకునేందుకు కమ్యూనిస్టులను దూతలుగా వాడుకుంటున్నారనే సంకేతాలు కనిపిస్తున్నాయి.మరోవైపు జగన్ రెడ్డి కూడా ఈ పరిణామాలను తన రాజకీయ రక్షణ కవచంగా, వ్యూహాత్మక ఆయుధంగా మలుచుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ పెద్దలతో సఖ్యతగా ఉంటూ తనపై ఉన్న కేసులు, ఇతర అంశాల్లో లబ్ధి పొందిన జగన్, ఇప్పుడు రాష్ట్రంలో అధికారం కోల్పోయాక జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయ దారులను వెతుక్కుంటున్నారు. కమ్యూనిస్టులతో వేదికలు పంచుకోవడం ద్వారా, అవసరమైతే తాము కాంగ్రెస్‌తో జతకట్టడానికి కూడా సిద్ధమేనన్న సంకేతాలను ఢిల్లీలోని బీజేపీ పెద్దలకు పంపుతూ ఒకరకమైన రాజకీయ బ్లాక్‌మెయిలింగ్ వ్యూహాన్ని అమలు చేస్తున్నట్లు కనిపిస్తోంది. తమ కేసులు, వ్యవహారాల విషయంలో ఈడీ దూకుడును తగ్గించాలన్నది ఆయన ప్లాన్ కావొచ్చు. సీపీఐ నాయకులను సజ్జల



రామకృష్ణారెడ్డి వెంటబెట్టుకుని స్వయంగా జగన్ వద్దకు తీసుకు వచ్చారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ ప్రభుత్వంపై వామపక్షాలు నిరంతరం పోరాటాలు చేయగా, మారిన రాజకీయ సమీకరణాలతో ఇప్పుడు అదే వామపక్ష నేతలను సజ్జల తాడేపల్లి గడప తొక్కించి అధినేతతో ముచ్చటించేలా చేయడం వెనుక ఏదో ఒక ప్రతిపక్ష ఐక్యత వ్యూహం ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇక ఆహ్వానం వరకు బాగానే ఉన్నా.. విజయవాడలో జరిగే రౌండ్ టేబుల్ భేటీకి జగన్ స్వయంగా హాజరయ్యే అవకాశాలు లేవు. ఉమ్మడి వేదికలపైకి రావడం గానీ, ఇతర పార్టీలు నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశాలకు స్వయంగా వెళ్లి కూర్చోవడం గానీ జగన్ రాజకీయ శైలిలో ఎన్నడూ కనిపించని వ్యవహారం. సీపీఐ నిర్వహించే ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి వైఎస్సార్‌సీపీ తరఫున ఒక అధికారిక ప్రతినిధి బృందాన్ని పంపిస్తారా అన్నది కూడా క్లారిటీ లేదు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు ప్రజా సమస్యలపై అందరితో కలిసి పనిచేయడానికి సానుకూలత వ్యక్తం చేసిన జగన్.. ఏదైనా ఉంటే తమ పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో పాల్గొనాలి కానీ.. తాము వేరే వారి కార్యక్రమాల్లో పాల్గొనడం ఏమిటని అనుకుంటారు.జగన్ రెడ్డి అనుసరిస్తున్న ఈ రాజకీయ విధానం అత్యంత ప్రమాదకరమైన మలుపులకు దారితీసే అవకాశం ఉంది. ఒకవైపు కాంగ్రెస్ పార్టీతో తమకున్న పాత వైరాన్ని, విభజన మచ్చను పక్కనబెట్టి సొంత ప్రయోజనాల కోసం దొడ్డిదారిన పొత్తులకు పావులు కదపడం ద్వారా ఆయన తన సిద్ధాంత రాహిత్యాన్ని బయటపెట్టుకుంటున్నారు. సీపీఐ రామకృష్ణ రాయబారంతో ప్రారంభమైన ఈ ప్రహసనం.. రేపటి రోజున వైఎస్సార్‌సీపీని కాంగ్రెస్ కూటమిలో భాగస్వామిగా నిలబెట్టే దిశగా సాగుతున్న మొదటి అడుగు అనడంలో సందేహం లేదు. బీజేపీపై ఒత్తిడి పెంచడానికి ఒకవైపు కమ్యూనిస్టులను వాడుకుంటూనే, మరోవైపు రాబోయే రోజుల్లో కేంద్రంలో అధికారం మారితే తమ ఉనికిని కాపాడుకోవడానికి జగన్ వేస్తున్న ఈ రాజకీయం ఎలాంటి ఫలితాలను ఇస్తుందో వేచి చూడాలి.

# ఏటీఎంలలో దుర్గమ్మ ప్రసాదం

**విజయవాడ :** రాష్ట్రంలో మొదటిసారిగా దుర్గమ్మ దేవస్థానంలో ప్రసాదం ఏటీఎంను ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకొచ్చారు. భక్తులు ప్రసాదం కౌంటర్ల వద్ద గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండే శ్రమ లేకుండా లడ్డూ ప్రసాదాన్ని పొందేందుకు ఈ ఆధునిక సాంకేతికత ఎంతో దోహదపడుతుందన్నారు దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ రామచంద్ర మోహన్. జఖఎ ద్వారా డిజిటల్ చెల్లింపులు జరిపి క్షణాల్లో ప్రసాదం పొందేలా రూపొందించారు. ప్రస్తుతం ట్రయల్ రన్ గా ఏర్పాటు చేశామని..పనితీరు పరిశీలించిన తర్వాత భక్తుల రద్దీ అధికంగా ఉండే ఇతర ప్రాంతాల్లోనూ మరిన్ని యంత్రాలు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తాం అన్నారు. ఉత్సవాల రద్దీ సమయంలోనే కాదు సాధారణ రోజుల్లోనూ సులువుగా లడ్డూ ప్రసాదం పొందొచ్చన్నారు. మరోవైపు ఫేక్ పూజా టికెట్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ కె. రామచంద్ర మోహన్. దేవాలయ దర్శనాలు, సేవల పేరిట దళారుల ప్రమేయాన్ని ఉపేక్షించేది లేదన్నారు. విజయవాడలో ఇటీవల వెలుగుచూసిన ఫేక్ పూజా టికెట్ల వ్యవహారంపై దేవస్థానం అధికార యంత్రాంగం తక్షణమే అప్రమత్తమై పోలీసులకు ఫిర్యాదు చేసిందని, బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆలయ సేవలను కేవలం ప్రభుత్వం, దేవస్థానం అధికారికంగా ఏర్పాటు చేసిన వెబ్‌సైట్లు, డిజిటల్ యాప్‌లు , అధీకృత కౌంటర్ల ద్వారా మాత్రమే పొందాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని పారదర్శకంగా సేవా టికెట్లు పొందాలని, దళారులను ప్రోత్సహించవద్దన్నార.ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు దేవాదాయశాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్. రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి తరలివచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు. సామాన్య భక్తునికే అగ్రస్థానం కల్పించే దిశగా ప్రతి విభాగం సమన్వయంతో పనిచేస్తోందని పేర్కొన్నారు. రద్దీ నియంత్రణ, క్యూలైన్ల నిర్వహణ, తాగునీరు, ప్రసాద వితరణ, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఎండ, వర్షాల బారిన పడకుండా షెడ్ల నిర్మాణం, నిరంతర పర్యవేక్షణకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చే ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా దర్శనం చేసుకుని వెళ్లేలా ప్రణాళికలు రూపొందించామని, ఉత్సవాలను విజయవంతం చేసేందుకు భక్తులందరూ అధికార యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలని కోరారు.

## ఏపీ వ్యాప్తంగా హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ దాడులు..



-మొదటిపేజీ తరువాయి

విభాగం డైరెక్టర్ జనరల్ సి. అరుణ్ బాబు పర్యవేక్షణలో ఈ ఆకస్మిక తనిఖీలు జరిగాయి. జాయింట్ ఫుడ్ కంట్రోలర్ బి. శ్రీనివాస్ నేతృత్వంలోని బృందాల్లో 40 మంది ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు, 13 మంది అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్లు పాల్గొన్నారు. నిబంధనలు పాటించని కారణంగా మూసివేసిన వాటిలో అనకాపల్లిలోని ఓ ధాబా, నెల్లూరు జొన్నవాడ రోడ్డులోని మరో ధాబా, నెల్లూరు ట్రంక్ రోడ్డులోని ఓ హోటల్, విశాఖపట్నం ఎంవీపీ కాలనీలోని టిఫిన్ సెంటర్, తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఓ భోజనశాల ఉన్నాయి. వీటితో పాటు, స్వల్ప ఉల్లంఘనలు గుర్తించిన మరో 45 సంస్థలకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేశారు. వివిధ రకాల నిబంధనల ఉల్లంఘనల కింద మొత్తం 30 కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. మూసివేసిన హోటళ్ల యాజమాన్యాలు ఆహార భద్రతా నిబంధనల ప్రకారం అవసరమైన మార్పులు చేసుకోవాలని, లోపాలను సరిదిద్దుకున్న తర్వాతే తిరిగి తెరుచుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులోనూ ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి తనిఖీలు కొనసాగిస్తామని ఉన్నతాధికారులు హెచ్చరించారు.

## గ్రామీణాభివృద్ధి పథకాలకు పెద్దపీట

-మొదటిపేజీ తరువాయి

అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. సభా ప్రాంగణం, భద్రతా చర్యలు, పార్కింగ్ సౌకర్యాలను నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేశ్ స్వయంగా పర్యవేక్షించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



మరోవైపు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కూటమి నేతలు సమాయత్తమవుతున్నారు. కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ, ఉదయగిరి నియోజకవర్గంలోని జనసేన, బీజేపీ నాయకులతో సమావేశమై ప్రజా సమీకరణపై చర్చించినట్లు తెలిపారు. "ప్రభుత్వం చేపడుతున్న ఈ మహత్తర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి. సెప్టెంబరు 29న రామాపురం గ్రామానికి భారీగా తరలివచ్చి 'పల్లె పండుగ 3.0'ను విజయవంతం చేయాలి" అని ఆమె ప్రజలను కోరారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కూటమి పార్టీల మధ్య సమన్వయం ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

సిద్ధంగా ఉండాలని, గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సమన్వయ కమిటీలను మరింత చురుగ్గా మార్చాలని సూచించారు. స్థానిక సమస్యలు, ప్రజావసరాలపై పూర్తి అవగాహన ఉండి, ప్రజల్లో ఆదరణ కలిగిన అత్యంత అనుకూలమైన అభ్యర్థులను గుర్తించడంపై దృష్టి సారించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. క్షేత్రస్థాయిలోని రాజకీయ పరిణామాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ, అందుకు అనుగుణంగా కార్యాచరణలో మార్పులు చేసుకోవాలని నేతలకు సూచించారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకత్వం, కార్యకర్తల మధ్య నిరంతర సమాచార మార్పిడి ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. స్థానిక ఎన్నికల్లో కూటమి ఐక్యతను చాటాలని, సమష్టి కృషితో ఘన విజయం సాధించాలని పల్లా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విశాఖపట్నం జిల్లా పార్లమెంట్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి ఎం.ఏ. షరీఫ్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, మూడు పార్టీల ముఖ్య నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్వర్ణ గ్రామ, వార్డు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సర్కార్ చర్యలు

స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడేలా నోషనల్ ఇంక్రిమెంట్లు, పదోన్నతులు, సెలవులు, కారుణ్య నియామకాలపై వేగంగా అడుగులు వేస్తోంది. సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ సానుకూల నిర్ణయాలు తీసుకుంటోంది. స్వర్ణ వార్డుల్లో పనిచేస్తున్న నాలుగు కేటగిరీల ఉద్యోగుల పదోన్నతులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం ప్రమోషన్ ఛానళ్లపై జీవో 244ను జారీ చేసింది. ఖాళీలను క్రమబద్ధీకరించి కొత్తగా 815 జూనియర్ అసిస్టెంట్ పోస్టులను ఏర్పాటు చేసింది. వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలకు పదోన్నతులు కల్పిస్తామని, ఆ ఖాళీలను వార్డు డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలతో భర్తీ చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్, వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీల 815 పోస్టులను గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1కు అప్‌గ్రేడ్ చేశారు. దీనివల్ల రెండు కేటగిరీల్లో 1,630 మందికి ప్రమోషన్లు రానున్నాయి. మిగిలిన రెండు కేటగిరీల ఉద్యోగు ల పదోన్నతులపై కమిటీ సిఫార్సులు రాగానే నిబంధనలు జారీ చేస్తామన్నారు. ఆరేళ్ల పాటు ఒకే పోస్టులో పనిచేసిన 1.14 లక్షల మంది ఉద్యోగులకు ఆటోమేటిక్ అడ్వాన్స్ మెంట్ స్కీమ్‌ను అమలు చేస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వంపై రూ.150 కోట్ల అదనపు భారం పడుతోంది. నోషనల్ ఇంక్రిమెంట్లపై ఆర్థిక శాఖ నివేదిక అందిన వెంటనే తుది నిర్ణయం తీసుకోనున్నారు. వీటి వల్ల సుమారు రూ.2,500 కోట్ల భారం పడుతుందని అంచనా వేశారు. శాఖలోని 18 కేడర్లకు ప్రమోషన్ ఛానళ్లు ఏర్పాటు చేసి ఇప్పటికే 14,331 మందికి పదోన్నతులు కల్పించారు. ఏఎన్ఎంలు, ఎనర్జీ, వెల్ఫేర్, ఇంజినీరింగ్, వ్యవసాయ, ఉద్యాన తదితర అసిస్టెంట్లకు మాతృశాఖల్లో ప్రమోషన్లు ఇచ్చారు.

**కారుణ్య నియామకాలు**

ఉద్యోగుల పని ఒత్తిడిని తగ్గించేందుకు జిల్లా స్థాయిలో కమిటీలు, గ్రీవెన్స్ సెల్‌ను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ సెలవు రోజుల్లో విధులు కేటాయించవద్దని అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఆటోమేటిక్ క్యాజువల్ లీవ్‌లకు ఆమోదం తెలుపుతూ, అర్హత మేరకు ఆర్జిత సెలవులు అమలు చేస్తున్నారు. ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా స్వర్ణ సిబ్బందికి మరణ ప్రయోజనాలు అందిస్తున్నారు. ఇప్పటికే అర్హులైన 121 మందికి కారుణ్య నియామకాలు కల్పించారు.

# కమలే అమృత్ వాణి-269



సూక్ష్మదృష్టిర్యస్య నిత్యం స తత్వం పరివిందతి।
బాహ్యరూపేణ మోహిత్వా న హి సత్యం ప్రకాశతే॥
తాత్పర్యం - కనిపించేది మాత్రమే నిజం అని భావించకూడదు.ప్రతి విషయాన్నీ లోతుగా పరిశీలించే అలవాటు అవసర ం.బాహ్యరూపం మనలను ఆకర్షి ంచవచ్చు,కానీ అసలు విలువ అంతరార్థంలో దాగి ఉంటుంది.ఒక సంఘటన వెనుక కారణాన్ని తెలుసుకోవాలి.ఒక వ్యక్తిని చూసి వెంటనే తీర్పు ఇవ్వకూడదు.విషయాన్ని పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాతే నిర్ణయానికి రావాలి.సూక్ష్మంగా పరిశీలించే దృష్టి మనకు సత్యాన్ని స్పష్టంగా చూపిస్తుంది.

✍కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

# మెరుగైన సేవలను అందించండి మానవత" కు మెజిస్టేట్ ఉద్బోధ.

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 27

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మరింత మెరుగైన సేవలను అందించడానికి కృషి చేయాలని జమ్మలమడుగు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ తంబిశెట్టి శ్రీనివాసులు ఉద్బోధించారు. పులివెందులలోని స్థానిక గీతా మందిరంలో మానవత సంస్థ సమావేశం అధ్యక్షులు చవ్వా కృష్ణారెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో మరింతగా సేవలను కొనసాగించాలన్నారు. మరో అతిథి వేముల ఎంఈఓ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మానవత సంస్థలో సభ్యులుగా చేరడం అదృష్టంగా భావించాలన్నారు. సంస్థ నిర్వహించే కార్యక్రమాలకు తమ సహకారం ఉంటుందన్నారు. అధ్యక్షుడు చవ్వా కృష్ణారెడ్డి తమ ప్రసంగంలో మానవత సభ్యత్వ నమోదు పెంపునకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. సలహాలు, సూచనలను స్వీకరించి సంస్థ అభివృద్ధికి మరింతగా కృషి చేస్తామన్నారు. చైర్మన్ డివి కొండారెడ్డి మాట్లాడుతూ మానవత సంస్థ సభ్యత్వం , కార్యక్రమాల నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులు గురించి ,





ముందుకు సాగాల్సిన తీరును గురించి వివరించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు జి. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సంస్థ చేపడుతున్న సేవల్లో క్షేత్రస్థాయిలో నిబ్బందికి ఎదురవుతున్న సమస్యలను తీర్చడానికి సభ్యులు కృషి చేయాలన్నారు. నలహా మండలి సభ్యులు రాఘవరెడ్డి మాట్లాడుతూ నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లు, ఆటుపోట్లను దాటుకొని ముందుకు సాగాలన్నారు. పెన్షనర్ల సంఘం అధ్యక్షులు ఏవి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పెన్షనర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, మంగళవారం నాటి ధర్నా విషయాలను వివరించారు. కోశాధికారి హరీష్ చంద్రారెడ్డి గత నెలలో సంస్థ చేపట్టిన కార్యక్రమాల వివరాలను తెలియజేశారు. ఎన్ గంగిరెడ్డి తమ ప్రసంగంలో మానవత సభ్యులకు ఆధ్యాత్మికత అవసరమన్నారు. దీనబంధు ఆశ్రమ నిర్వాహకులు జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఆటుపోట్లు ఎదురుకావడం సాధారమని, వాటిని తట్టుకొని సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. "దీనబంధు " కు. రూ. 5వేలు దీనబంధు ఆశ్రమ నిర్వాహకులు జనార్దన రెడ్డికి మానవత సంస్థ రూ 5 వేలు విరాళంగా అందజేసింది. సమావేశానికి హాజరైన సభ్యులకు రిటైర్డ్ తెలుగు పండితులు ఎస్ గంగిరెడ్డి అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మానవత కన్వీనర్ బివి .కృష్ణారెడ్డి తోపాటు పలువురు మానవత కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

# కరుణించి కాపాడమ్మ అంకాలమ్మ తల్లి

-ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అంకాలమ్మ తల్లి

పులివెందుల అర్బన్ సెప్టెంబర్ 27



పులివెందల పట్టణం పార్నపల్లి రోడ్డు సమీపంలో నడిబొడ్డున కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి ఆదివారం వర్వదినాన ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయాస్తమాన అమ్మవారికి వంచామృతాభిషేకం, సహస్రనామార్చన, కుంకు మార్చన, తదితర పూజా కైకర్యాల అనంతరం వట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకొని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, ప్రతి ఆదివారం ఆలయానికి వస్తున్నటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేస్తూ జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ పరీక్షలు- వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

-దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 27



పులివెందుల పట్టణంలోని సి ఎస్ ఐ సి చర్చి గ్రౌండ్ లో ఈ నెల 30 వ తేదీ బుధవారం నిర్వహించే ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు, యు సి పి ఐ సి చైర్మన్ డాక్టర్ కోలా ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో ఆదివారం విలేకరులతోమాట్లాడుతూ క్యాన్సర్ నిర్ధారణ మరియు అవగాహన కోసం ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు మరియు బాధితులకు తప్పనిసరిగా ఎంతో దోహదవ డుతుందని,పులివెందుల నియోజకవర్గంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో మహిళలకు, పురుషులకు ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు చేనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కిమ్స్ సవేరా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వివరాల కోసం ఈ నెంబర్ను 9456789050 సంప్రదించాలన్నారు.

## ప్రజల భాగస్వామ్యమే వికసిత్ భారత్‌కు బలం

-దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలి: భాజపా జిల్లా అధికార

ప్రతినిధి గాలి హరిప్రసాద్

వేంపల్లె సెప్టెంబరు 27 (కదిలించే వార్త):




ప్రజల భాగస్వామ్యంతోనే వికసిత్ భారత్ నిర్మాణం సాధ్యమవుతుందని భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఆదివారం 138వ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని వీక్షించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలతో పలు కీలక అంశాలపై తన ఆలోచనలను వంచుకున్నారని తెలిపారు.దేశ భద్రత, స్వచ్ఛత, సామాజిక బాధ్యత, యువత భవిష్యత్తు, జనగణన వంటి అంశాలను ప్రధాని ప్రస్తావించారని హరిప్రసాద్ పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో ప్రభుత్వంతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమని, ప్రతి పౌరుడు తన బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారని చెప్పారు. 2016 సెప్టెంబరు 28, 29 తేదీల్లో భారత సైన్యం నిర్వహించిన సర్జికల్ స్ట్రైక్స్‌కు పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా వాటిని ప్రధాని గుర్తుచేశారని తెలిపారు. దేశ భద్రత, సైనికుల త్యాగాల పట్ల ప్రజల్లో గౌరవం, జాతీయ ఐక్యత మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు.దేశంలోని సామాన్య ప్రజల ఆలోచనలు, అనుభవాలు, సేవా కార్యక్రమాలకు 'మన్ కీ బాత్' ద్వారా జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తోందని హరిప్రసాద్ అన్నారు. ప్రజల సూచనలు, అభిప్రాయాలను దేశవ్యాప్తంగా చర్చకు తీసుకురావడం ద్వారా ప్రజాస్వామ్య భాగస్వామ్యానికి ఈ కార్యక్రమం వేదికగా నిలుస్తోందని చెప్పారు.రాబోయే జనగణనలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలని ప్రధాని పిలుపునిచ్చారని తెలిపారు. ఖచ్చితమైన జనాభా సమాచారం దేశ భవిష్యత్ ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనకు ఎంతో అవసరమని అన్నారు.స్వచ్ఛత కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యతగా భావించి పరిసరాల పరిశుభ్రతకు కృషి చేయాలని ప్రధాని సూచించారని చెప్పారు. అదేవిధంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించడంతో పాటు డ్రగ్స్ రహిత భారత్ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారని తెలిపారు.భద్రత నుంచి స్వచ్ఛత వరకు, యువత నుంచి సామాజిక బాధ్యత వరకు ప్రతి రంగంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచుతూ 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణానికి ప్రతి పౌరుడు తన వంతు పాత్ర పోషించాలనే సందేశాన్ని 138వ 'మన్ కీ బాత్' ద్వారా ప్రధాని చాటిచెప్పారని హరిప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం మాజీ జిల్లా కార్యదర్శి మునగల చంద్ర, రమణయ్య రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా మైదానంలో చైతన్య విద్యార్థుల జోరు!

-యోగా, షాట్‌పుట్, లాంగ్‌జంప్‌లో సత్తా.. పలు బహుమతులు కైవసం

వేంపల్లె సెప్టెంబరు 27 (కదిలించే వార్త):




వేంపల్లిలోని స్వామి వివేకానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో నిర్వహించిన మల్టీ కాన్టిట్యూయెన్సీ స్థాయి క్రీడా పోటీల్లో చైతన్య హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. వివిధ క్రీడా విభాగాల్లో వలు బహుమతులు సాధించి పాఠశాలకు పేరు తీసుకొ చ్చారు.8వ తరగతి విద్యార్థి బి.శ్రీకాంత్ యోగా విభాగంలో మూడో స్థానం సాధించాడు. 10వ తరగతి విద్యార్థిని బి.మైనావతి షాట్‌పుట్‌లో ప్రథమ, లాంగ్‌జంప్‌లో మూడో స్థానం సాధించి సత్తా చాటింది. ఎస్.భరద్వాజ్ రెడ్డి షాట్‌పుట్‌లో ద్వితీయ స్థానం, బి.నిరంజన్ లాంగ్‌జంప్‌లో ద్వితీయ స్థానం సాధించారు.విద్యార్థుల విజయాలపై పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. విజేతలు భవిష్యత్తులో జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు.

# విద్యార్థుల ప్రాణాలతో ఆటలాడొద్దు"

-తొండూరు గురుకుల ఘటనపై పులివెందుల అంబేద్కర్ సర్కిల్‌లో నిరసన

-అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన ఏ ఐ ఎస్ పి కడప జిల్లా అధ్యక్షులు సిబిగె దినేష్ కుమార్

-ప్రిన్సిపాల్ విధుల నిర్వహణపై కూడా సమగ్ర విచారణ జరపాలని ఏ ఐ ఎన్ పి డిమాండ్

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 27






తొండూరు అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటనపై బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏ ఐ ఎస్ పి ఆధ్వర్యంలో పులివెందుల అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఐ ఎస్ పి కడప జిల్లా అధ్యక్షులు సిదిగె దినేష్ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యతో పాటు సురక్షితమైన వాతావరణం, నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన నీరు, పారిశుద్ధ్య వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. అయితే తొండూరు గురుకులంలో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యే వరిస్థితి ఏర్పడటం ఆ పాఠశాల నిర్వహణపై తీవ్ర ప్రశ్నలను లేవనెత్తుతోందన్నారు. ఒక్కరోజు జరిగిన ఘటనగా దీనిని ముగించకుండా, ఈ పరిస్థితి ఎందుకు ఏర్పడింది? ముందుగా విద్యార్థులు, తల్లిదండ్రులు చేసిన ఫిర్యాదులను అధికారులు ఎందుకు పట్టించుకోలేదు? పాఠశాల నిర్వహణను ఎవరు పర్యవేక్షిస్తున్నారు? అనే ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ప్రిన్సిపాల్ తనకు అప్పగించిన పరిపాలనా, పర్యవేక్షణ బాధ్యతలను సక్రమంగా నిర్వహించారా లేదా అనే అంశంపై ప్రత్యేకంగా విచారణ జరపాలని కోరారు. ఆహారం, తాగునీరు, మరుగుదొడ్లు, వంటశాల, డైనింగ్ హాల్, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై ప్రిన్సిపాల్ మరియు సంబంధిత అధికారులు నిర్వహించిన పర్యవేక్షణకు సంబంధించిన రికార్డులను పరిశీలించాలని అన్నారు. విద్యార్థుల అస్వస్థతకు కారణమైన ఆహారం లేదా ఇతర పరిస్థితులను శాస్త్రీయంగా నిర్ధారించేందుకు ఆహార, నీటి నమూనాలను వరీక్షించి, వూర్తి నివేదికను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆరోగ్యంపై నిర్లక్ష్యానికి పాల్పడినట్లు విచారణలో తేలిన ప్రతి ఒక్కరిపై కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గురుకులంలో ప్రత్యేక పారిశుద్ధ్య, ఆరోగ్య తనిఖీలు నిర్వహించాలని కోరారు. "విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా అధికారులు మౌనం వహిస్తే ఏ ఐ ఎస్ పి చూస్తూ ఊరుకోదు. విద్యార్థుల భద్రత కోసం ప్రశ్నించడం మా బాధ్యత. బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తాం" అని సిదిగె దినేష్ కుమార్ స్పష్టం చేశారు. అధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని, నిర్లక్ష్యం వహిస్తే ఏ ఐ ఎన్ పి ఆధ్వర్యంలో తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని ఆయన హెచ్చరించారు.

# ట్రిపుల్‌ఐటీలో మహిళల భద్రతపై అవగాహన

-దిశ యాప్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

వేంపల్లె సెప్టెంబరు 27 (కదిలించే వార్త):





ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో మహిళలు, విద్యార్థినుల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ విజయప్రకాష్ ఆదేశాల మేరకు విద్యార్థి సంక్షేమ శాఖ, ఎన్ఎన్ఎస్ యూనిట్--6 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. డి. కోనప్ప ఆధ్వర్యంలో, ఇడుపులపాయ పోలీసుల సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా అత్యవసర సమయాల్లో ఉపయోగించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్లు, సైబర్ భద్రత, సైబర్ నేరాల నివారణ, వ్యక్తిగత సంబంధాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిత్వ వికాసం, క్యారెక్టర్ బిల్డింగ్ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఇడుపులపాయ ఎస్ఐ శ్రీప్రియ దిశ యాప్ ముఖ్య లక్షణాలు, వినియోగ విధానాన్ని విద్యార్థులకు వివరించారు. ఆవద సమయంలో మహిళలు దిశ యాప్ ద్వారా పోలీసుల సహాయం ఎలా పొందవచ్చో తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారి సందేహాలను నివృత్తి చేశారు.ఆన్‌లైన్‌లో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకునే విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. నిజ జీవితంలో చోటుచేసుకున్న సంఘటనలు, కేసులను ఉదాహరణలుగా వివరిస్తూ వాటి నుంచి నేర్చుకోవాల్సిన భద్రతా అంశాలను వివరించారు.కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, బాధ్యతాయుత ప్రవర్తనపై అవగాహన పెంపొందించారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీప్రియ, పోలీసు సిబ్బంది, ఎన్ఎన్ఎస్ యూనిట్--6 వాలంటీర్లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మానవతా వేంపల్లి మాసాంతర సమావేశం విజయవంతం

-సేవా కార్యక్రమాల విస్తరణ.. సభ్యత్వ పెంపుపై చర్చ

వేంపల్లి, సెప్టెంబరు 27 (కదిలించే వార్త):





మానవతా సంస్థ ఆధ్వర్యంలో వేంపల్లిలో నిర్వహించిన మాసాంతర సమావేశం విజయవంతంగా జరిగింది. సంస్థకు చెందిన సుమారు 30 మంది సభ్యులు పాల్గొని భవిష్యత్ సేవా కార్యక్రమాలు, సభ్యత్వ విస్తరణ, అవసరంలో ఉన్నవారికి సహాయం అందించే అంశాలపై చర్చించారు.సమావేశానికి సంస్థ చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి, కో-చైర్మన్ కృష్ణ తేజ, కన్వీనర్ రంగా రెడ్డి, ప్రెసిడెంట్ సుభాష్, జిల్లా కన్వీనర్ యోగేశ్వర బాబు, ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ బాలాజీ, కో-చైర్మన్ గోవర్ధన్, కోశాధికారి ధనుంజయ హాజరయ్యారు. బోర్డు సభ్యులు రామ్ మోహన్ రెడ్డి, రాజారామ్, రంగయ్య, రామ్మనోహర్, నాగభూషణ, చలపతి, రాచవీటి తేజతో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.ముద్దనూరు నుంచి ప్రత్యేక అతిథిగా గీతా పవన్ హాజరై హిందూ ధర్మం, మానవత్వం, జీవరాశుల పట్ల మన బాధ్యత తదితర అంశాలపై మాట్లాడారు. సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.చైర్మన్ బి. చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ సభ్యులందరూ సమన్వయంతో, ఐకమత్యంగా పనిచేసి మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. సంస్థ సభ్యత్వాన్ని విస్తరించేందుకు ప్రతి సభ్యుడు తన వంతు కృషి చేయాలని కోరారు.కొత్తగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సహకార కమిటీకి బాలాజీ చైర్మన్‌గా, గోవర్ధన్ కో-చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనాథలు, నిరాశ్రయులు, అంత్యక్రియలకు సహాయం అవసరమైన కుటుంబాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి సంస్థ సభ్యుల సహకారంతో సేవలు అందించేలా కమిటీ పనిచేయనుంది.కో-చైర్మన్ కృష్ణ తేజ మాట్లాడుతూ సభ్యులంతా ఐక్యంగా పనిచేస్తే సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించవచ్చన్నారు. జిల్లా కన్వీనర్ యోగేశ్వర బాబు మాట్లాడుతూ సంస్థ సేవలను వేంపల్లికే పరిమితం చేయకుండా పరిసర గ్రామాలకు విస్తరించాలని సూచించారు. సేవాభావం ఉన్న వ్యక్తులు, వ్యాపారవేత్తలు, వ్యాపార సంస్థల నిర్వాహకులను సంస్థలో భాగస్వాములను చేయాలని కోరారు.ప్రెసిడెంట్ సుభాష్ మాట్లాడుతూ కులం, మతం, ప్రాంతం అనే వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికీ సమానంగా సేవ చేయడమే మానవతా సంస్థ ప్రధాన లక్ష్యమన్నారు. వేంపల్లి మండలంతో పాటు పరిసర గ్రామాల్లో సేవలు అవసరమైన వారిని గుర్తించి సాధ్యమైన సహాయం అందించేందుకు సభ్యులు చొరవ చూపాలని కోరారు.సమావేశం అనంతరం ప్రెసిడెంట్ సుభాష్, కోశాధికారి ధనుంజయ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేంపల్లి పట్టణంతో పాటు పరిసర గ్రామాలు, వ్యాపార వర్గాల్లో సభ్యత్వాన్ని విస్తరించేందుకు కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు. సమావేశం సభ్యుల మధ్య సమన్వయం, ఐక్యత, సేవా భావాన్ని మరింత బలోపేతం చేసిందని నిర్వాహకులు తెలిపారు.

# హక్కులకై పోరాడితే అరెస్టులా?

-విజయవాడ ఘటనను తీవ్రంగా ఖండించిన ఏఐవైఎఫ్ కడప జిల్లా కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్

బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త సెప్టెంబర్ 27



విజయవాడలో తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను ప్రభుత్వం పోలీసులతో అరెస్టు చేయించడాన్ని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ తీవ్రంగా ఖండిస్తున్నదని కడప జిల్లా కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు ప్రభుత్వ సేవలను నిరంతరం అందిస్తున్న గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు విజయవాడలో తమ సమస్యలపై ఆందోళన చేపడితే, వారి వినతులను ఆలకించాల్సిన ప్రభుత్వం నిర్బంధ చర్యలకు దిగడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికీ ఉందనే విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. అరెస్టులతో ఉద్యమాలను అణచివేయలేరని స్పష్టం చేస్తూ, అదుపులోకి తీసుకున్న సచివాలయ ఉద్యోగులను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే ఉద్యోగ సంఘాల ప్రతినిధులను ప్రభుత్వం చర్చలకు పిలిచి, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు స్పష్టమైన హామీ ఇవ్వాలన్నారు. సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించకపోతే, భవిష్యత్తులో ఉద్యోగులు చేపట్టే ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాలకు ఏఐవైఎఫ్ పూర్తి సంఘీభావం, మద్దతు తెలుపుతుందని హెచ్చరించారు.

# మెగా డీఎస్సీ అక్రమాలను పక్కదారి పట్టించేందుకు రాంగోపాల్ రెడ్డి ఆరోపణలు

-పులివెందుల వైకాపా నేతల విమర్శ

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 27

మెగా డీఎస్సీ లో జరిగిన అక్రమాలను కప్పి పుచ్చుకోవడానికి రామగోపాల్ రెడ్డి రోజుకో రాగంలో భాగమే సచివాలయ ఉద్యోగ నియామకాలపై ఆరోపణలని పులివెందుల వైకాపా నేతలు విమర్శించారు. ఆదివారం ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో పులివెందుల మాజీ మున్సివల్ చైర్మన్ వరప్రసాద్, మైనార్టీ నాయకుడు రసూల్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, గంగాధర్ రెడ్డి కోడి రమణ పార్నపల్లి కిషోర్ మరియు హఫీజ్ తదితరులు రాంగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై మండిపడుతూ దేశ చరిత్ర లోనే అత్యంత పారదర్శకంగా సచివాలయ నియామకాలు చేపట్టిన ఘనత జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందని, ఓఎంఆర్ షీట్ లను, సర్టిఫికెట్ వెరిఫికేషన్ డేటాను అభ్యర్థులకు ఆన్లైన్ లో అందుబాటులో ఉంచి మెరిట్ ప్రాతిపదికన అభ్యర్థుల ఎంపిక నిర్వహించారని, జగన్ మోహన్ రెడ్డి చెప్పినట్లు సచివాలయ నియామకాలపై ఏ ఎంక్వయిరీ కైనా సిద్ధం అని, అలాగే డీఎస్సీ పై వస్తున్న ఆరోపణలపై సీబీఐ విచారణకు ఆదేశించాలని లేకపోతే లోకేష్ రాజీనామా చేయాలని, ప్రభుత్వంలో ఉండి కూడా ఆధారాలు ఉంటే నిరూపించాల్సింది పోయి సచివాలయ నియామకాలపై చౌకబారు ఆరోపణలు చేయడం రామగోపాల్ రెడ్డి కి సిగ్గుచేటని, కూటమి ప్రభుత్వం నిర్వాకంవలన అటు నిరుద్యోగుల పరిస్థితి , నరైన అలవెన్సులు, ప్రమోషన్లు లేక ఇటు ఉద్యోగుల పరిస్థితి దారుణంగా మారిందని, నిరాధారాలతో సచివాలయ నియామకాలపై ఆరోపణలు చేస్తున్న రామగోపాల్ రెడ్డి ఆధారాలు ఉంటే నిరూపించాలని లేదంటే సచివాలయ ఉద్యోగులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతి ఏడాది సంక్రాంతికి వగటి వేషగాళ్లు వచ్చినట్లు పులివెందులలో ఎన్నికలు రాగానే సన్నాయి నొక్కులతో కూటమి నాయకులు



పగటి వేషగాళ్లలా మారి ప్రజలను మభ్యపెడుతున్నారని, కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నరేళ్లు అవుతున్న ఒక్క రూపాయి కూడా పులివెందుల మున్సిపాలిటీ అభివృద్ధి కోసం చంద్రబాబు కేటాయించలేదని అలాంటి చంద్రబాబుని రాంగోపాల్ రెడ్డి నిలదీయాలని డిమాండ్ చేశారు.

# ముఖ్యమంత్రి గారూ.. పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలను ఎప్పుడు ప్రారంభిస్తారు?

-పులివెందులపై వగ వద్దు.. కడప జిల్లాపై కక్ష వద్దు

-350 ఎంబీబీఎస్, 48 పీజీ సీట్లు కోల్పోయాం: డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

వేంపల్లె సెప్టెంబరు 27 (కదిలించే వార్త):

కోట్లాది రూపాయల ప్రజాధనం ఖర్చు చేసి, భవనాలు నిర్మించి, సిబ్బందిని నియమించి, జాతీయ వైద్య మండలి నుంచి అనుమతులు పొందిన పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాల ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోకపోవడంపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్, రాజ్యసభ మాజీ సభ్యుడు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లకు పైగా గడిచినా వైద్య కళాశాలను ప్రారంభించకపోవడం దురదృష్టకరమన్నారు. పులివెందులపై పగ, కడప జిల్లాపై కక్ష భావనలను పక్కనపెట్టి కళాశాలను వెంటనే ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబును డిమాండ్ చేశారు.ఆదివారం వేంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో తులసిరెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలోనే పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాల కోసం సుమారు రూ.100 కోట్ల విలువైన 47 ఎకరాల 58 సెంట్ల భూమిని కేటాయించారని తెలిపారు. భవనాలు, మౌలిక సదుపాయాల కోసం దాదాపు రూ.412 కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసినట్లు వివరించారు. 625 పడకల ఆసుపత్రి భవనాల నిర్మాణం పూర్తయిందని, పాత ఆసుపత్రి నుంచి కొత్త భవనానికి వైద్య సేవలను తరలించడం కూడా జరిగిందని తులసిరెడ్డి తెలిపారు. నర్సింగ్ కళాశాల భవనాలు పూర్తిగా సిద్ధమయ్యాయని, వైద్య కళాశాల భవనాలు 60 నుంచి 70 శాతం, హాస్టళ్లు, క్వార్టర్ల నిర్మాణాలు సుమారు 70 శాతం పూర్తయ్యాయని పేర్కొన్నారు.ప్రిన్సిపల్, సూపరింటెండెంట్, హెచ్ఓడీలతో పాటు 60 మంది వైద్యులు, 70 మంది నర్సులు, 130 మంది ఇతర సిబ్బందిని గత ప్రభుత్వ హయాంలోనే నియమించినట్లు చెప్పారు.వులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలను నేషనల్ మెడికల్ కమిషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, 2024--25 విద్యా సంవత్సరానికి 50 ఎంబీబీఎస్ సీట్లకు 2024 ఆగస్టు 16న లెటర్ ఆఫ్ పర్మిషన్ ఇచ్చారని తులసిరెడ్డి తెలిపారు.అయితే అనంతరం మౌలిక వసతులు, ఫ్యాకల్టీకి సంబంధించిన అంశాలను ప్రస్తావిస్తూ ఏపీ వైద్య విద్యాశాఖ 2024 సెప్టెంబరు 10న ఎన్ఎంసీకి లేఖ రాసిందని, దాని తరువాత 50 ఎంబీబీఎస్ సీట్లకు ఇచ్చిన అనుమతి ఉపసంహరణకు దారితీసిందని పేర్కొన్నారు.ఇక్కడ వనిచేస్తున్న సిబ్బందిని ఇతర ప్రభుత్వ వైద్య కళాశాలలకు బదిలీ చేయడంతో పాటు, కొన్ని వైద్య పరికరాలను కూడా ఇతర కళాశాలలకు తరలించారని ఆయన ఆరోపించారు.ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల కారణంగా పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాల 2024--25 విద్యా సంవత్సరంలో 50, 2025--26లో 150, 2026--27లో మరో 150 ఎంబీబీఎస్ సీట్లను కోల్పోయిందని తులసిరెడ్డి తెలిపారు. మొత్తంగా 350 ఎంబీబీఎస్ సీట్లతో పాటు 48 పీజీ సీట్లు కూడా కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు.కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన భవనాలను వినియోగంలోకి తీసుకురాకపోవడం వల్ల ప్రజలకు, విద్యార్థులకు ప్రయోజనం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.రాజకీయ విభేదాలను పక్కనపెట్టి ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని తులసిరెడ్డి కోరారు. పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలను వీలైనంత త్వరగా ప్రారంభించి, వైద్య విద్యకు సంబంధించిన సీట్లను తిరిగి తీసుకురావడంతో పాటు స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.“పులివెందులపై వగ వద్దు.. కడప జిల్లాపై కక్ష వద్దు. ప్రజాధనంతో నిర్మించిన వైద్య కళాశాలను ఇకనైనా ప్రారంభించండి” అని తులసిరెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు.



# ఘనంగా ముగిసిన యంత్ర 2K26 -- మూడు రోజుల సాంకేతిక సదస్సు ముగింపు సభ

పులివెందుల: సెప్టెంబర్ 27 కదిలించే వార్త

జై ఎన్ టి యు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, పులివెందులలోని మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన యంత్ర 2ఖ26 -- మూడు రోజుల జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు, వర్క్‌షాప్‌లు మరియు అవగాహన కార్యక్రమాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. యంత్ర 2ఖ26 ముగింపు సభకు ముఖ్య అతిథిగా పులివెందుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్ పురుషోత్తం రాజు హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా ఎస్ . సారా సుహాసిని, ప్రిన్సిపాల్, జి వెంకటప్ప మెమోరియల్ స్కూల్, పులివెందుల, మరియు Romana Shaheen, ప్రిన్సిపాల్, ఝుఎంఅఒష్ఠ ఝ్ఛఅంష్ఠ =వఒఒఎ ఝాఎష్ఠశీశీశ్రీ, వేంపల్లి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, డా.. కృష్ణ నాయక్, ఎస్ డి ఫర్వీజ్ హుస్సేన్, యంత్ర 2ఖ26 కన్వీనర్ సీనియర్ ప్రొఫెసర్ డా. వి. వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఆర్ పురుషోత్తం రాజు మాట్లాడుతూ, ఇంజినీరింగ్ విద్యార్థులు కేవలం పుస్తక పరిజ్ఞానానికే పరిమితం కాకుండా ప్రయోగాత్మకంగా ఆలోచించి, తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాజానికి మరియు ముఖ్యంగా రైతులకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని సూచించారు. తాను కూడా రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తినని, రైతులు ఎదుర్కొనే కష్టాలను ప్రత్యక్షంగా చూశానని తెలిపారు. రైతులకు డ్రోన్ టెక్నాలజీపై ఉచిత శిక్షణ అందించాలనే యంత్ర 2K26 నిర్వాహకుల ఆలోచన అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు, రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. విశిష్ట అతిథి శ్రీమతి Romana Shaheen మాట్లాడుతూ, దక్షిణ భారతదేశంలో జన్మించి విద్యను అభ్యసించే అవకాశం లభించడం మన అదృష్టమని అన్నారు. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ బాల్య వివాహాలు, నిరక్షరాస్యత వంటి సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులు కష్టపడి చదివి, ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. మరో విశిష్ట అతిథి శ్రీ. సారా సుహాసిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, పాఠ్యాంశాలతో పాటు సాంకేతిక, సృజనాత్మక మరియు ప్రాయోగిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. యంత్ర 2ఖ26లో భాగంగా మూడు రోజుల పాటు డ్రోన్ టెక్నాలజీ, రోబోటిక్స్ విత్ AI, ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్, పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, టెక్నికల్ క్విజ్, ఫోటో కాంటెస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా రైతులకు డ్రోన్ టెక్నాలజీపై అవగాహన కల్పించడంతో పాటు, డ్రోన్ల వినియోగం, కొనుగోలు విధానం, వ్యవసాయంలో డ్రోన్ల ఉపయోగాలు మరియు ప్రభుత్వ సబ్సిడీలపై నిపుణుల ద్వారా అవగాహన కల్పించారు. మూడు రోజుల కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముగింపు సభలో బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సాంకేతిక ప్రతిభను ప్రదర్శించారు. యంత్ర 2ఖ26 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన IIITDM Kurnool, Dhaksha Remote Pilot Training Organization (RPTO), Hyderabad, ANGRAU మరియు ఇతర భాగస్వాములు, అధ్యాపకులు, విద్యార్థులు, రైతులు మరియు పాల్గొన్న పాఠశాలల ప్రతినిధులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ యంత్ర కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి 320 మంది విద్యార్థులు మరియు దాదాపు 100 రైతులు విచ్చేశారు. మూడు రోజుల పాటు సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాభివృద్ధి, రైతు అవగాహన మరియు విద్యార్థుల ప్రతిభకు వేదికగా నిలిచిన యంత్ర 2ఖ26 విజయవంతంగా ముగిసింది.





# మానవతా సంస్థ తరఫున రక్తదాత పక్కీరయ్యకు ఘనసత్కారం

రాయచోటి కదిలించే వార్త సెప్టెంబర్ 27

లక్కిరెడ్డిపల్లి నలంద హై స్కూల్ నందు మానవతా సంస్థ నెలవారి సమావేశంలో మానవతా ఆత్మీయ సహకార చైర్మన్ కొలిమి పక్కిరయ్య రక్తదాన సేవా కార్యక్రమాన్ని గుర్తించి తెలుగు రాష్ట్రాలలో ఉత్తమ సేవా పురస్కారాన్ని అందించినందుకు గాను అలాగే సినీ పరిశ్రమకు లాస్ట్ బెంచ్ డైరీ సినిమాతో హీరోగా పరిచయమవుతున్న శుభ సందర్భంగా మానవతా సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగినది. పక్కిరయ్య మాట్లాడుతూ ఇప్పటివరకు దాదాపు 57 సార్లు అవసరమైన సమయంలో రక్తదానం ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే 37 సార్లు సొంతంగా రక్తదానం చేయడం జరిగిందని కార్యక్రమంలో తెలియజేశారు వక్తలు మాట్లాడుతూ ఎవరికైనా అత్యవసర సమయాల్లో రక్తం కావాలి అంటే లక్కిరెడ్డివల్లె పరిసర ప్రాంతాల్లో మొట్టమొదటిసారిగా గుర్తొచ్చే పేరు కొలిమి పకీరయ్య అని అలాగే ఆయన చాలామందికి రక్తదానం చేయడమే కాకుండా తన శిష్యుల ద్వారా కూడా రక్తదానం చేసే విధంగా ప్రేరేపిస్తాడు ఆయన ఆదర్శంగా తీసుకొని యువతి యువకులు ప్రతి ఆరు నెలలకు ఒకసారి కచ్చితంగా రక్తదానం చేయడం ఒకరికి ప్రాణదానం చేయడమే కాకుండా శరీర ఆరోగ్యం కూడా బాగుంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టి ఉమావతి రెడ్డి, వై ప్రసాద్ యాదవ్, ఏఎన్ బాలసుబ్రమణ్యం, రీజియన్ కమిటీ సభ్యులు ఈవి కృష్ణ చైతన్య రెడ్డి,కార్యదర్శి ముక్తియార్ అహ్మద్, శివయ్య, రామాంజనేయులు, హెచ్ శ్రీనివాసులు, మనోహర్ రెడ్డి, వేణు, జయన్న, రెడ్డయ్య, సుబ్బయ్య, విశ్వనాథ్, శ్రీరాములు, మానవతా సభ్యులు, మానవతామూర్తులు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# అక్టోబర్ నెలలో బ్రహ్మోత్సవాలు తిరుమలలో శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

తిరుమల కదిలించే వార్త 27 సెప్టెంబర్

తిరుమలలో అక్టోబరు 12 నుండి 20వ తేదీ వరకు శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబరు 16న గరుడ వాహనం, 17న పుష్పకవిమానం, అక్టోబరు 19న స్వర్ణరథం, 20న చక్రస్నానం శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబరు 12 నుండి 20వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. చాంద్రమానం ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకోసారి అధికమాసం వస్తుంది. ఇలావచ్చిన సందర్భాల్లో కన్యామాసం(భాద్రపదం)లో వార్షిక బ్రహ్మోత్సవాలు, దసరా నవరాత్రుల్లో (ఆశ్వయుజం) నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ధ్వజారోహణం, పెద్ద రథం, ధ్వజావరోహణం ఉండవు. ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8 నుండి 10 గంటల వరకు, రాత్రి వాహనసేవ 7 నుండి 9 గంటల వరకు జరుగుతుంది. గరుడవాహనసేవ రాత్రి 6.30 నుండి 11.30 గంటల వరకు జరుగుతుంది. ఈ బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వైశిష్ట్యం ఇలా ఉంది. వాహన సేవల వివరాలు : అక్టోబరు 11 -- అంకురార్పణం -- రాత్రి 7 నుండి 9 గంటల వరకు అక్టోబరు 12 -- బంగారు తిరుచ్చి ఉత్సవం -- ఉదయం 9 గంటలకు పెద్దశేష వాహనం -- రాత్రి 7 గంటలకు అక్టోబరు 13 -- చిన్నశేష వాహనం -- ఉదయం 8 గంటలకు ంస వాహనం -- రాత్రి 7 గంటలకు అక్టోబరు 14 -- సింహ వాహనం -- ఉదయం 8 గంటలకు ముత్యపువందిరి వాహనం -- రాత్రి 7 గంటలకు అక్టోబరు 15 -- కల్పవృక్ష వాహనం -- ఉదయం 8 గంటలకు సర్వభూపాల వాహనం -- రాత్రి 7 గంటలకు అక్టోబరు 16 -- మోహినీ అవతారం -- ఉదయం 8 గంటలకు రుడ వాహనం -- సాయంత్రం 6.30 గంటలకు అక్టోబరు 17 -- హనుమంత వాహనం -- ఉదయం 8 గంటలకు ష్పక విమానం -- సాయంత్రం 4 గంటలకు గజ వాహనం -- రాత్రి 7 గంటలకు అక్టోబరు 18 -- సూర్యప్రభ వాహనం -- ఉదయం 8 గంటలకు ంద్రప్రభ వాహనం -- రాత్రి 7 గంటలకు అక్టోబరు 19 -- స్వర్ణరథం -- ఉదయం 7 గంటలకుఅశ్వ వాహనం -- రాత్రి 7 గంటలకు అక్టోబరు 20 -- చక్రస్నానం -- ఉదయం 6 గంటలకు జరుగును






# యువత జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి

పులివెందుల కదిలించే వార్త సెప్టెంబర్ 27

పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో 28వ తేదీ సోమవారం నేడు ఉదయం 9 గంటల నుండి జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల యాజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా పత్రికాముఖంగా తెలియజేస్తూ ఉద్యోగ అవకాశాలను పొందడానికి నిరుద్యోగ యువత జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని, ఇంటర్వ్యూలను ఎదుర్కొనే అనుభవం లభించి, భయం తొలగిపోతుందని, కంపెనీల ప్రతినిధులతో నేరుగా మాట్లాడి మీ ప్రతిభను నిరూపించుకొని ఉద్యోగ అవకాశాలు పొందవలెనని, పులివెందుల నియోజకవర్గం లోని నిరుద్యోగ యువత ఈ జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలని, పిలుపునిస్తూ, ఇలాంటి జాబ్ మేళాలు రానున్న కాలంలో మా కాలేజీ తరపున నిరుద్యోగ యువతకు జాబ్ మేళాలు నిర్వహించడం జరుగుతుందన్నారు

# పులివెందుల మున్సిపల్ ఎన్నికలపై జనసేన కసరత్తు

-పోటీ చేసే స్థానాలపై నేడు కీలక సమావేశం

-ఆశావహ అభ్యర్థులు, నాయకులు హాజరుకావాలి: దాసరి రవిశంకర్

వేంపల్లె సెప్టెంబరు 27 (కదిలించే వార్త):



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పులివెందుల మున్సిపాలిటీ ఎన్నికలపై జనసేన పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది. మున్సిపాలిటీలో పార్టీ తరఫున పోటీ చేయాల్సిన స్థానాలు, పార్టీ బలాబలాలు, ఎన్నికల వ్యూహంపై చర్చించేందుకు సోమవారం కీలక సమావేశం నిర్వహించనున్నారు.జనసేన పార్టీ కడప పార్లమెంట్ స్థానిక సంస్థల ఎన్నికల కోఆర్డినేటర్, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ సోమవారం పులివెందులకు రానున్నట్లు జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల కమిటీ సభ్యుడు దాసరి రవిశంకర్ తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో మధ్యాహ్నం 12 గంటలకు పులివెందుల ఆర్అండ్బీ వసతి గృహంలో సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో పులివెందుల మున్సిపాలిటీలో జనసేన పార్టీ తరఫున పోటీ చేసే స్థానాలు, స్థానికంగా పార్టీ బలాబలాలు, ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణ తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. కడప పార్లమెంట్ స్థానిక సంస్థల ఎన్నికల కోఆర్డినేషన్ టీం సభ్యులు జీవీ రమణ, పంద్రా రంజిత్కుమార్, ఉదయశ్రీ సమావేశానికి హాజరుకానున్నట్లు వెల్లడించారు.పులివెందుల మున్సిపాలిటీ నుంచి జనసేన తరఫున పోటీ చేయాలని భావిస్తున్న నాయకులు, కార్యకర్తలు, ఆశావహ అభ్యర్థులు సమావేశానికి హాజరై తమ అభిప్రాయాలను తెలియజేయాలని దాసరి రవిశంకర్ పిలుపునిచ్చారు.

# సచివాలయ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

-అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి జాల జయవర్ధన్

కడప సెప్టెంబర్ 27 కదిలించే వార్త



సచివాలయ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి జాల జయవర్ధన్ డిమాండ్ చేశారు. ఆదివారం విజయవాడ ధర్నా చౌక్‌లో సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు చేపట్టిన ఆందోళన సందర్భంగా పోలీసుల కఠిన వైఖరిని ఆయన ఖండించారు. ఉద్యోగులు న్యాయమైన డిమాండ్ల కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన చేస్తున్నారని తెలిపారు.ప్రభుత్వం పోలీసు చర్యలకు బదులుగా ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని జయవర్ధన్ కోరారు. ఉద్యోగులపై తీసుకున్న చర్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మన కడపలో ఇప్పుడు స్కైలబాన్ కేఫ్

కడప సెప్టెంబర్ 27 కదిలించే వార్త



కడప నగరంలోని రాజారెడ్డి వీధిలో, ఎస్పీ బంగ్లా సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్కైలబాన్ కేఫ్ ను మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ భాష, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఉమైర్ ప్రారంభించారు. స్కైలబాన్ కేఫ్ అధినేత అస్లం గారి ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి హాజరైన అంజాద్ భాష కేఫ్‌ను ప్రారంభించి, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షఫీ దాసరి శివప్రసాద్ .తోటకృష్ణ .జమీల్, నాయకులు యూనోస్, మొహమ్మద్ అలీ, కేఫ్ నిర్వాహకులు, సిబ్బంది, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెరలకు ఎస్టి హోదా కల్పించాలి.



కడప సెప్టెంబర్ 27 కదిలించే వార్త

దేశంలోని వడ్డెర కులస్తులకు ఎస్టి హోదా కల్పించాలని ఆదివారం నగరంలోని బీసీ భవన్ నందు జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు ఓర్సు బాలకొండయ్య ఆధ్వర్యంలో జాతీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జాతీయ వడ్డెర సంఘం నాయకులు బత్తల వెంకటేశ్వర మౌర్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో వెనుకబడిన వర్గాల్లో వడ్డెర సంఘం ఒకటి అని పేర్కొన్నారు. స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాల అయినప్పటికీ వడ్డెర సంఘము కులస్తులు విద్య ఉద్యోగ రాజకీయ ఆర్థికంగా వెనకబడి ఉన్నారని తెలిపారు. సమాజంలో సమ సమాజ స్థాపన కొరకై అన్ని వర్గాలను రాజకీయంగా ఎదగడానికి రాజ్యాంగము రిజర్వేషన్ కల్పించింది అన్నారు. ఆర్థికంగా వెనుకబడియున్న వడ్డెర సంఘస్తులను ఎస్టి హోదాను కల్పించి అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాలుగు లక్షల ప్రజలతో త్వరలోనే విజయవాడ నందు వడ్డెర సంగస్తులతో సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయచోటి వెంకటసుబ్బయ్య, దేరెంగుల వెంకటసుబ్బయ్య, కొండేటి సుధాకర్, మంజుల రామకృష్ణ, ఓర్సు వీర భాస్కర్ ,ఓర్సు భవాని శంకర్ ,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన మాజీ వైసిపి కార్పొరేటర్ బండారు నాగమల్లిక, బండారు శివకేశవ



కడప సెప్టెంబర్ 27 కదిలించే వార్త

కడప నగరంలోని ఐఎంఎన్ హాల్ లో వైఎస్ఆర్సిపి 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు నాగమల్లిక ఆమె భర్త బండారు శివకేశవ ఆదివారం భారతీయ జనతా పార్టీలో 100 మందితో కలిసి చేరారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు జంగటి వెంకటసుబ్బయ్య పార్టీ కండువా వేసి వాటిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ భావజాలం చిన్నప్పటి నుంచి నాకు ఉంది అని శివ కేశవ తెలిపారు. అంజద్ భాష రాజకీయాల్లోకి వచ్చేటప్పుడు నాకోసం పార్టీలో చేరని అడిగితే మీరు ఉన్నంతవరకు మీ అమ్మకి వస్తాను మీరు ప్రజాసేవలో లేకపోతే తిరిగిన మాతృ పార్టీలోకి వస్తానని అప్పుడే చెప్పానని తెలిపారు. ఇప్పుడు అంజద్ భాషను ప్రజలు తిరస్కరించడం జరిగింది అన్నారు. బిజెపిలో చేరడం వలన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధిలో భాగంగా భారత్ కార్యక్రమంలో నా వంతు సహాయ సహకారాలు పార్టీ అందిస్తారని తెలిపారు వచ్చే స్థానిక ఎన్నికల్లో శక్తి వంచన లేకుండా పార్టీని గెలిపించడానికి ప్రయత్నిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో వంగల శశిభూషణ్ రెడ్డి, బీరం సుబ్బారెడ్డి, బత్తుల పవన్ కుమార్, చేకూరి శారద, కోడూరు మల్లికార్జున,ప్రవీణ్ కుమార్,బాలకృష్ణ యాదవ్,జిల్లా నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

-వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: ఎస్ఐ తిరుపాల్ నాయక్



వేంపల్లె సెప్టెంబరు 27 (కదిలించే వార్త):

వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని వేంపల్లె ఎస్ఐ తిరుపాల్ నాయక్ హెచ్చరించారు. ఆదివారం పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలతో పాటు ఇతర వాహనాలను తనిఖీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని ఎస్ఐ తెలిపారు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించడం ప్రమాదకరమని, వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఎస్ఐ పేర్కొన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు డాక్టర్ ఆనంద్, శ్రీనాథ్‌రెడ్డి, నిత్య పూజయా పాల్గొన్నారు.

# పట్రా నాయుళ్ల సత్రం అధ్యక్షుడిగా గడ్డం గంగినాయుడు ఏకగ్రీవం



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త సెప్టెంబర్ 27

స్థానిక పట్రా నాయుళ్ల అన్నదాన సత్రం మరియు కళ్యాణ మండపం నూతన అధ్యక్షుడిగా గడ్డం గంగినాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం సత్రం ప్రాంగణంలో కమిటీ సభ్యులు, కుల పెద్దల సమక్షంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గత కొంతకాలంగా అధ్యక్షుడిగా సేవాలందిస్తున్న తివ్వన బ్రహ్మయ్య వ్యక్తిగత కారణాలు, వనుల ఒత్తిడి వల్ల స్వచ్ఛందంగా పదవి నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. దీంతో ఖాళీ అయిన అధ్యక్ష పదవికి, ప్రస్తుతం కమిటీ డైరెక్టర్‌గా కొనసాగుతున్న గడ్డం గంగినాయుడు పేరును సభ్యులు ప్రతిపాదించారు. సత్రం అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలను గుర్తించిన కమిటీ సభ్యులు, పట్రా కులస్తులు ఆయన ఎన్నికకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గడ్డం గంగినాయుడు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కమిటీ సభ్యులకు, కుల పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అందరి సహకారంతో సత్రం, కళ్యాణ మండప అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సత్రం కమిటీని మరింత బలోపేతం చేసేందుకు గాను మరికొంత మందిని నూతన డైరెక్టర్లుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్రా నాయుళ్ల సంఘం కమిటీ సభ్యులు, కుల పెద్దలు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్రహ్మంగారిమఠంలో ఎం ఈ ఎఫ్ జాతీయ, రాష్ట్ర నాయకులు మరియు నూతన కమిటీ సభ్యులకు ఘన సన్మానం



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త సెప్టెంబర్ 27

మండల పరిధిలోని నందివల్లె గ్రామం ఆర్ సి ఎం చర్చి ప్రాంగణంలో బ్రహ్మంగారిమఠం మాదిగ ఉద్యోగస్థుల సమైక్య (ఎం ఈ ఎఫ్) ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేత నియమితులైన మాదిగ జాతి మహిళా మణులు, రాష్ట్ర మహిళా విభాగం జాయింట్ సెక్రటరీ అనకర్ల సోనియా, రాష్ట్ర విజిలెన్స్ కమిటీ మెంబర్ తలారి చైతన్యలను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ జాతీయ కోర్ కమిటీ మెంబర్లు సిరంగి దేవానందం, ఓబులాపురం శోభన్ కుమార్, జాతీయ సంయుక్త కార్యదర్శి ఈరి జోనెష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిచ్చిక బాబు హాజరై ప్రసంగించారు. నాయకులకు, సన్మాన గ్రహీతలకు మాదిగ ఉద్యోగుల సమైక్య ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన మండల ఎం ఈ ఎఫ్ టీమ్ సభ్యులు హరినాథ్, ఓబయ్య, కె. బాలగురయ్య (టీచర్), ఎన్. ప్రవీణ్ (టీచర్), వులి బాలరాజు (కండక్టర్), పి. ఆనందరావు (కండక్టర్), అనకర్ల సుందరయ్య (కండక్టర్), ఎ. ఓబయ్య (108 హెల్త్ డిపార్ట్‌మెంట్), నాగిపోగు జగన్ (ప్రిన్సిపాల్, వీరబ్రహ్మేంద్రస్వామి డిగ్రీ కాలేజ్), గొడుగునూరు వీరయ్య (ప్రొఫెసర్) తదితరులకు బ్రహ్మంగారిమఠం మాదిగ ఉద్యోగుల సమైక్య తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మాదిగ ఉద్యోగులు, ప్రజాసంఘాల నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి జన్మదిన వేడుకలు



రాయచోటి కదిలించే వార్త సెప్టెంబర్ 27

చిన్నమండెం మండలం పడమటికొన గ్రామం బోరెడ్డిగారిపల్లిలోని స్వగృహంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి కుమారుడు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండిపల్లి అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి కేక్ కట్ చేసి మండివల్లి నిశ్చల్ నాగిరెడ్డికి ఆత్మీయంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిశ్చల్ నాగిరెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# తిరుపతి జిల్లాను పర్యాటక రంగంలో దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

-ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నూతన విధానాలతో టూరిజం అభివృద్ధికి శ్రీకారం : జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు

-పుణ్యక్షేత్రమైన తిరుపతిని పరిశుభ్రంగా ఉంచుకుందాం : కమిషనర్ ఎం. జయకృష్ణ

తిరుపతి కదిలించే వార్త 27 సెప్టెంబర్

తిరుపతి జిల్లాను పర్యాటక రంగంలో దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక శిల్పారామం లో ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఎం జయకృష్ణ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, ఆర్డి టూరిజం రమణ ప్రసాద్, జిల్లా టూరిజం అధికారి జనార్దన్ రెడ్డి, ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్ బాలాజీ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాను పర్యాటక రంగంలో దేశంలోనే ఒక ఆదర్శవంతమైన జిల్లాగా అభివృద్ధి చేయడానికి రెవెన్యూ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. జిల్లాలో పర్యాటక ప్రాజెక్టుల అభివృద్ధికి అవసరమైన భూములన కేటాయించడానికి రెవెన్యూ శాఖ సిద్ధంగా ఉందని, ఇప్పటికే కొన్ని భూములను ఇవ్వడంతో పాటు మరికొన్ని ముందస్తు చర్యల చేపట్టామన్నారు. తిరుపతి అంటేనే ఒక పవిత్రమైన పుణ్యక్షేత్రమని, ఇక్కడ ఆధ్యాత్మిక టెంపుల్ టూరిజంతో పాటు అటవీ శాఖ సహకారంతో ఈకో-టూరిజం కూడా విశేషంగా అభివృద్ధి చేసే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్, రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ మరియు టూరిజం స్పెషల్ సీఎస్ (సి.ఎస్.), ఎండీ ల మార్గదర్శకత్వంలో జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ నేతృత్వంలో సమగ్ర రోడ్‌మ్యాప్‌తో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి వనులు జరుగుతున్నాయని తెలిపారు. సాధారణ రోజుల్లోనే రోజుకు 80,000 నుండి 90,000 మంది వరకు భక్తులు మరియు పర్యాటకులు తిరుపతికి వస్తుంటారని, చుట్టుపక్కల ఉన్న ఇతర దేవాలయాలు, పచ్చదనంతో కూడిన ప్రాంతాలను కలుపుకుని పర్యాటక రంగాన్ని మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. ?అందరి ఉమ్మడి సహకారంతో తిరువతి జిల్లా పర్యాటక రంగంలో సరికొత్త శిఖరాలను చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ శు భాకాంక్షలు తెలియజేశారు. తిరువతి జిల్లాలో పర్యాటక రంగాన్ని సరికొత్త ఎత్తులకు తీసుకెళ్లేందుకు "డిజిటల్ అజెండా -- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ త్రూ ఇన్సిడెంట్ టూరిజం" అనే థీమ్‌తో ప్రత్యేక ప్రణాళికలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుపతిని గ్లోబల్ టూరిజం డెస్టినేషన్‌గా మార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విస్తృత చర్యలు చేపడుతున్నారన్నారు. ప్రస్తుతం తిరుపతికి వచ్చే పర్యాటకులు సగటున 18 గంటలు మాత్రమే ఉంటున్నారని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పర్యాటకులను కనీసం 2 నుండి 3 రోజుల పాటు ఇక్కడే ఉండేలా ఆకర్షణీయమైన ప్యాకేజీలు, రంగాలను సిద్ధం చేస్తున్నారు. కేవలం టెంపుల్ టూరిజానికే పరిమితం కాకుండా అగ్రికల్చర్, ఈకో, బీచ్, ఎడ్యుకేషన్, సైన్స్, వెల్నెస్, మైస్ (MICE - Conference/Exhibitions) మరియు వెడ్డింగ్ డెస్టినేషన్ టూరిజం రంగాలుగా జిల్లాను అభివృద్ధి చేస్తున్నారు. అమరావతితో పాటు తిరుపతిని గ్లోబల్ టూరిజం డెస్టినేషన్‌గా కేంద్ర ప్రభుత్వం గుర్తించిందని, ఇందులో భాగంగా తిరుపతి అభివృద్ధికి రూ. 500 కోట్ల నిధులు రానున్నాయి. పర్యాటకుల సౌకర్యార్థం ఒబెరాయ్, రాడిసన్, మ్యారియట్, ఎలిమెంట్స్, సి.ఆర్.ఆర్ (5-స్టార్), ఎసెన్షియా (3-స్టార్) వంటి ప్రముఖ హోటల్ శృంఖలాలు నూతన ప్రాజెక్టులను ప్రారంభించ ోతున్నాయన్నారు. తిరుపతి, మెట్టుకండ్రిగ (రూ. 18 కోట్ల అభివృద్ధి ప్రాజెక్ట్), వెంకటగిరి చీరల క్లస్టర్, మాధవవరం ఉడ్ కార్వింగ్ ప్రాంతాలను టూరిస్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్లుగా తీర్చిదిద్దుతున్నాతన్నారు. దీని ద్వారా స్థానిక స్వయం సహాయక సంఘాలు, చేతివృత్తుల వారి ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రణాళికల ద్వారా జిల్లా స్థూల ఉత్పత్తి పెరగడంతో పాటు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు, వ్యాపార ప్రగతి కలగనున్నాయి. ?బెంగళూరు, చెన్నై వంటి నగరాలతో పోటీపడుతూ తిరుపతిని అన్ని రంగాల పర్యాటక రంగానికి కేంద్రబిందువుగా మార్చేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమగ్ర ప్రణాళికతో ముందడుగు వేస్తున్నట్లు తెలియజేశారు. తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ జయకృష్ణ మాట్లాడుతూ తిరుపతికి వచ్చే యాత్రికులకు పరిశు భ్రతను నగరపాలక సంస్థ అందిస్తోందని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా పరిసరాల పరిశుభ్రతను, చెత్త నిర్వహణపై ప్రభుత్వాలు అందిస్తున్న సూచనలను పాటిస్తే ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. అధునాతన సాంకేతికతను అభివృద్ధి చేసుకుంటూ టూరిజం రంగంలో రాష్ట్రం నూతన మార్పులకు శ్రీకారం చుట్టిందని, మరింత అభివృద్ధి చెందడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.



# జగ్గంపేటలో కూటమి విజయధ్వంకా మోగించేందుకు సిద్ధమైన శ్రేణులు



-30 వేల అభివృద్ధి పుస్తకాలతో ప్రచారానికి సిద్ధమైన జ్యోతుల నెహ్రూ సైన్యం

-స్థానిక సంస్థల ఎన్నికలకు అందరూ సిద్ధం కావాలి

-నియోజకవర్గ విస్తృత సమావేశంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,నవీన్

జగ్గంపేట, సెప్టెంబర్ 27 (కదిలించే వార్త) :

స్థానిక సంస్థల సమరానికి జగ్గంపేట కూటమి శ్రేణులు స్థానిక సమరానికి సిద్ధమయ్యాయి.రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ విస్తృతస్థాయి ఆత్మీయ సమ్మేళనం హోరెత్తింది. జగ్గంపేట ఎమ్మెల్యే ,టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు , తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా జరిగిన ఈ భేటీలో నాయకులు, కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం ఉరకలెత్తింది.

-కూటమి జెండా ఎగరాల్సిందే - త్యాగానికి సిద్ధం కావాలి:

ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో, కేంద్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందని, అదే ఊపుతో స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ మూడు పార్టీలు కలిసి ఉమ్మడి అభ్యర్థులతో బరిలోకి దిగుతాయని, పార్టీ కోసం, కూటమి విజయం కోసం కొంతమంది టికెట్లు త్యాగం చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఆలోచనలకు అనుగుణంగా గెలుపు గుర్రాలకే టికెట్లు ఇచ్చి విజయధ్వంకా మోగిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

-30 వేల పుస్తకాలతో ప్రజల్లోకి:

జగ్గంపేట నియోజకవర్గంలో గత రెండేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రూపొందించిన ప్రత్యేక అభివృద్ధి పుస్తకాలను ఈ నెల 30 వ తేదీ నుంచి కార్యకర్తలు ప్రచారానికి సిద్ధమయ్యారు. ఇందుకోసం ఏకంగా 30 వేల పుస్తకాలను ముద్రించామని, ప్రతి క్లస్టర్ ఇంచార్జి గ్రామాల ముఖ్య నాయకులతో కలిసి ప్రభుత్వం చేసిన మేలును వివరించాలని ఆదేశించారు.

-ప్రతి మండలానికి ప్రత్యేక కమిటీ:

పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, సమర్థులైన అభ్యర్థులను ఎంపిక చేసేందుకు ప్రతి మండలానికి నలుగురు సభ్యులతో ప్రత్యేక కమిటీలు వేస్తున్నట్లు వెల్లడించారు. జగ్గంపేటకు అడపా భరత్, కిర్లంపూడికి కందుల చిట్టిబాబు, గోకవరానికి ఎస్వీఎన్ అప్పలరాజు, గండేపల్లికి మారిశెట్టి భద్రం నాయకత్వం వహించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తారని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి రథం మరింత వేగంగా ముందుకు సాగాలంటే స్థానిక సంస్థల్లో కూటమి జెండా ఎగరాల్సిందేనని, ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేసి కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ, ఆత్మ కమిటీ, ఆలయ అభివృద్ధి కమిటీచైర్మన్లు, 4 మండలాల టిడిపి అధ్యక్షులు, 12 మంది క్లస్టర్ ఇంచార్జిలు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, వివిధ ప్రాజెక్టుల చైర్మన్లు, సొసైటీ అధ్యక్షులు, మాజీఎంపీపీలు, జడ్పిటిసిలు, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, మండల స్థాయి, గ్రామస్థాయి టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

-ఈనెల 28వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ

-సోమవారం ఉదయం 10 గంటల నుండి పిజిఆర్ఎస్ నిర్వహణ..

-రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలి

-జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 27 :

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవఎశీయిఎ.ఖజూ.స్రశీఱ.అఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు.

-ఈనెల 28వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ :

ఈనెల 28వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 10:00 నుండి నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. సోమవారం ఉదయం 10:00 నుండి పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ డేను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సాప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం ఉదయం 10:00 నుండి పూర్తి అయ్యే వరకు డివిజన్, మండల మరియు ఎస్.జి.ఎస్.డబ్ల్యూ స్థాయిలలో పి.జి.ఆర్.ఎస్. గ్రీవెన్స్ డేను నిర్వహించాలని ఆర్.డి.ఓలు, తహసీల్దార్లు మరియు పి.డి.ఓలకు సూచించడమైనది.



# శ్రీ సాయి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో యువత భవితకు భరోసా కార్యక్రమం






-పాల్గొన్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ..

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 27 :

అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డు నందు గల శ్రీ సాయి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో ఆదివారం యువత భవితకు భరోసా కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి గైనిక్ డాక్టర్ బాల కుమారి, కళాశాల ప్రిన్సిపాల్ అమృత, ఏవో రామకృష్ణ, కళాశాల నర్సింగ్ విద్యార్థులు, లెక్చర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ నర్సింగ్ కళాశాలలో డిప్లమా మరియు డిగ్రీ నర్సింగ్ విద్యను అభ్యసించి నేటి సమాజంలో ఉత్తమ సేవా రంగంలో గుర్తింపు పొందడానికి ఎన్నో అవకాశాలున్నాయని తెలిపారు. భారతదేశంలో మదర్ తెరిసా చేసిన సేవలకు ఎంతో గుర్తింపు వచ్చిందని, సేవ రంగంలో ఇలాంటి గుర్తింపు ఉంటుందన్నారు. స్టాఫ్ నర్స్ గా స్కిల్స్ బాగా నేర్చుకుని పట్టణాలలో, నగరాలలో, ఇతర దేశాల్లో కూడా ఎన్నో అవకాశాలు మెడికల్ విద్యార్థులకు లభిస్తున్నాయని తెలియజేశారు. కార్పొరేటర్ హాస్పిటల్స్ విస్తరిస్తున్నాయి, వాటికి తగ్గట్టుగా మెలకువలు నేర్చుకొని ఉన్నత శిఖరాలు చేరాలని తెలియజేశారు. తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేయాలన్నారు. విద్యార్థులు చిన్నవయసులోనే మత్తు మరియు డ్రగ్స్ వాటికి దూరంగా ఉండాలని, బాలికలు అవగాహన కలిగి ఉండాలని, మహిళల సంబంధించినటువంటి యాప్ లో అప్డేట్ గా ఉండాలని తెలియజేశారు.

# క్లెయిమ్‌లు, అభ్యంతరాలపై సూపర్‌చెక్

**-కలెక్టరేట్ లో ఈఆర్ఓలతో క్లెయిమ్‌లు, అభ్యంతరాలపై సూపర్‌చెక్ ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ తో కలిసి నిర్వహించిన అనంతపురం జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్, ఆంధ్రప్రదేశ్ మిషన్ ఫర్ క్లీన్ కృష్ణ గోదావరి కెనాల్స్ మేనేజింగ్ డైరెక్టర్ జి.సి.కిషోర్ కుమార్ ఐ.ఏ.ఎస్..**

**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 27**

అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఆదివారం ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – 2026)పై ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ తో కలిసి క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల సూపర్‌చెక్ (క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల ధృవీకరణ)ను అనంతపురం జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ మరియు ఆంధ్రప్రదేశ్ మిషన్ ఫర్ క్లీన్ కృష్ణ గోదావరి కెనాల్స్ మేనేజింగ్ డైరెక్టర్ జి.సి.కిషోర్ కుమార్ ఐ.ఏ.ఎస్ నిర్వహించారు జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ రెండవ విజిట్ లో ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో సమీక్ష నిర్వహించి, జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ లాగిన్ లో వచ్చిన 181 సూపర్‌చెక్ క్లెయిమ్స్ ని జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ క్షుణ్ణంగా పరిశీలించి ఈఆర్ఓలకి దిశా నిర్దేశం చేశారు. ఇందులో చేర్పులు (అడిషన్స్) కు సంబంధించి 97 క్లెయిమ్స్ ని, మార్పులకు సంబంధించి 75 క్లెయిమ్స్ ని, తొలగింపు (డిలిషన్)నకు సంబంధించి 9 క్లెయిమ్స్ కలుపుకొని మొత్తం 181 క్లెయిమ్స్ ని సూపర్‌చెక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్ఓలకు పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ జి.సి.కిషోర్ కుమార్.. సర్ ప్రక్రియలో భాగంగా చేపట్టిన చర్యలకు సంబంధించిన పలు క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ రికార్డులు ఈఆర్ఓల వారీగా యాదృచ్ఛికంగా (ర్యాండంగా) తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ఈఆర్ఓలకు పలు సూచనలు చేశారు. బల్క్ గా పెద్ద ఎత్తున ఫారం 6,7,8 లు జరగరాదని జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఆదేశించారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరును నమోదు కాకుండా వదలరాదన్నారు. ఓటరు జాబితాలో అనర్హులకు స్థానం కల్పించరాదన్నారు. క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ కి సంబంధించి ఓటరుగా అర్హతకు సంబంధించి సమర్పించాల్సిన డాక్యుమెంట్ల వివరాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. పంచనామా, స్పీకింగ్ ఆర్డర్ ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను జిల్లాలో బాగా చేపట్టారని జిల్లా కలెక్టర్ ను జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్



అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – 2026) లో భాగంగా పలు క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ కు సంబంధించిన వివరాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఈఆర్ఓలు అనంతపురం ఆర్డీఓ ప్రేమంతకుమార్, కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, ఎస్డీసిలు రామ్మోహన్, రమేష్ రెడ్డి, వెంకట నారాయణ, రవిశంకర్ రెడ్డి, కిరణ్మయి, ఏఈఆర్ఓలు, ఎన్నికల విభాగం డివ్యూటీ తహసిల్దార్ కనకరాజ్, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, ఎలక్షన్ డిటిలు, పాల్గొన్నారు.

# రాజ్యాంగ హక్కులు ప్రతి ఒక్కరికి అందాలి..





**-గౌరవ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జస్టిన్ లిసాగిల్ వర్చువల్ గా నూతన కోర్టుల ప్రారంభోత్సవం.**

**తాడిపత్రి, కదిలించే వార్త, సెప్టెంబర్ 27:**

అనంతపురం జిల్లాలోని తాడిపత్రి ,గుత్తి లో ఆదివారం ఉదయం గౌరవ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జస్టిన్ లిసాగిల్ వర్చువల్ గా ఆయా ప్రాంగణాలలో నూతన కోర్టులను ప్రారంభించారు. అంతకుముందు తాడిపత్రిలో అదనపు న్యాయస్థానాలను హైకోర్టు నుంచి జిల్లా వ్యవహారాల పర్యవేక్షించే పరిపాలన న్యాయమూర్తి శ్రీమతి బి. ఎస్.జస్టిన్ భానుమతి, ఇతర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిన్ సురేష్ రెడ్డి మరియు జస్టిన్ చల్లా గుణరంజన్ లు హాజరై నూతన కోర్టు భవనాలను ప్రారంభించారు. తాడిపత్రి లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిన్ లిసాగిల్ వర్చువల్ విధానం ద్వారా మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతిపారుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు మరియు న్యాయపరమైన రక్షణలో అందరికీ సమానంగా అందేలా చూడాల్సిన బాధ్యత న్యాయవ్యవస్థ, బార్ కార్య నిర్వాహక వ్యవస్థ తో పాటు ప్రతి పౌరుడు పైనా ఉందన్నారు. రాజ్యాంగంలోని వివిధ ఆర్టికల్ ల ద్వారా ప్రజలకు స్ఫూర్తిని కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే న్యాయ సేవలను ప్రజలకు చేరువగా తీసుకెళ్లే విధంగా కృషి చేయాలన్నారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాల కంటే అనంతపురం జిల్లాలో నూతనంగా 17 కొత్తగా అదనపు కోట్లు మంజూరైన విషయాన్ని గుర్తు చేశారు. తాడిపత్రి లో సివిల్ జడ్జి కోర్టు (సీనియర్ డివిజన్) అలాగే అదనపు సివిల్ జడ్జి కోర్టు (జూనియర్ డివిజన్) తాడిపత్రి మరియు ఒకటవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు, గుత్తిలో అదనపు సివిల్ జడ్జి కోర్టు జూనియర్ డివిజన్ ను నేడు ప్రారంభించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ముఖ్యంగా న్యాయవాదులు కూడా న్యాయస్థానా నిర్ణయాలను విస్తృత దృక్పథంతో అర్థం చేసుకోవాలని సూచించారు. న్యాయవృత్తిలో అనుభవాల వలన కక్షిదారులకు సత్వర న్యాయం జరుగుతుందన్నారు. న్యాయవ్యవస్థలో నిరంతర అధ్యయనం ,ఆత్మ పరిశీలన, అనుభవాలు చాలా ప్రాధాన్యమైనవని పేర్కొన్నారు. న్యాయమూర్తులు మరియు న్యాయవాదులు సమన్వయంతో ప్రజలకు న్యాయవ్యవస్థను చేరువుగా తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో కోర్టుల పనితీరుపై ప్రత్యేక దృష్టిని సాధించడం జరిగిందని నూతన న్యాయస్థానాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అభివృద్ధి చర్యలు తీసుకుంటామని గౌరవ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జస్టిన్ లిసాగిల్ తెలిపారు.

**-ప్రజలకు న్యాయవ్యవస్థను మరింత చేరువ చేయాలి...**

గౌరవ హైకోర్టు న్యాయమూర్తి శ్రీమతి జస్టిన్ బి.ఎస్. భానుమతి ప్రజలకు న్యాయవ్యవస్థను మరింతగా చేరువ చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని గౌరవ హైకోర్టు న్యాయమూర్తి మరియు అనంతపురం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి శ్రీమతి జస్టిస్ బి.ఎస్. భానుమతి తెలిపారు. న్యాయవ్యవస్థ సమర్థవంతంగా పనిచేయడానికి బార్, బెంచ్ మధ్య సమన్వయం అత్యంత కీలకమని పేర్కొ న్నారు. కోర్టులో వాదనలు వినిపించే ప్రతి న్యాయవాది ఆఫీసర్ ఆఫ్ ది కోర్టుగా వ్యవహరిస్తూ, న్యాయస్థానానికి సహక రించాలని అలాగే చట్టపరమైన అంశాలను సమగ్రంగా కోర్టుకు తెలియజేయాలన్నారు. న్యాయ సేవల వేగవంతమే ప్రధాన ధ్యేయంగా పోర్టు కేసుల సంఖ్యను తగ్గించాలన్న సంకల్పంతో ఉన్నత న్యాయస్థానాలకు అదనపు కోట్లను మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. న్యాయమూర్తులు మరియు న్యాయవాదులు కక్షిదారులను దృష్టిలో ఉంచుకొని సత్వరమే ఆయా కేసులను పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని జిల్లాల పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో కొత్త జిల్లాలకు తగిన న్యాయస్థానాలు ఏర్పాటు అందులో మౌలిక సదుపా యాలను కల్పించుటకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా న్యాయవ్యవస్థ పై పెరుగుతున్న పని భారాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు



తగిన కోర్టు భవనాలు సిబ్బంది సాంకేతిక సదుపాయాలు మరియు ఇతర మౌలిక వసతులు అవసరమని గౌరవ న్యాయమూర్తి తెలిపారు.

**-అనంతరం గౌరవ హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ జస్టిన్ కె .సురేష్ రెడ్డి, శ్రీ జస్టిన్ చల్లా గుణరంజన్ గారు వేరువేరుగా మాట్లాడుతూ**

న్యాయస్థానాల మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవడం జరుగుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సమాజంలోని బలహీనవర్గాలు, ఆశ్రయ గృహాల్లో ఉన్న పిల్లలు మరియు ఇతర అవసరమైన వారికి చట్టపరమైన రక్షణ, సంక్షేమ సేవలు అందేలా న్యాయవ్యవస్థ మరియు కార్యనిర్వాహక వ్యవస్థ సమన్వయంతో వని చేయాలని సూచించారు. న్యాయస్థానాల ఏర్పాటు అభివృద్ధికిజిల్లా ప్రభుత్వ యంత్రాంగం మరియు న్యాయవ్యవస్థకు చెందిన అధికారులు, ఇతర సంబంధిత విభాగాల సమన్వయం అవసరమన్నారు. ఈ సందర్భంగా న్యాయస్థానాల వట్ల ప్రజలకు మెరుగైన సేవలు అందించడం వట్ల చూపుతున్న నిబద్ధతను న్యాయమూర్తులు అభినందించారు.

**-అనంతరం సభాధ్యక్షత వహించినగౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి**

ఈ. భీమా రావు మాట్లాడుతూ న్యాయస్థానాల వల్ల ప్రజలకు సత్వర సమర్థవంతమైన న్యాయం అందించే కేంద్రంగా ఆయా కోర్టులో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన ఆయా కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేసిన బార్ అసోసియేషన్ సభ్యులకు, న్యాయవాదులు, అధికారులు ప్రజలకు ప్రత్యేకంగా అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు.

**-ఆ తర్వాత ముఖ్య అతిథులకు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం చేశారు.**

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్. పి జగదీష్ తో పాటు అనంతపురం ఎడిజె జడ్జి శ్రీమతి సత్యవాణి, గుత్తి అదనపు జిల్లా జడ్జి శ్రీ శంకర్రావు, గుత్తి సీనియర్ సివిల్ జడ్జి శ్రీ కాశీ విశ్వనాథ్ ఆచారి, అనంతపురం ఎక్సైజ్ కోర్టు జడ్జి శ్రీమతి పావని, తాడిపత్రి జూనియర్ సివిల్ జడ్జి శ్రీ అనిల్ కుమార్ నాయక్, తాడపత్రి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏవి రమణారెడ్డి ఇతర సభ్యులు, పలు శాఖలకు చెందిన అధికారులు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు అవార్డుల దరఖాస్తులు అక్టోబర్ 05 వ తేదీ వరకు పొడిగింపు

**-జర్నలిస్టుల ప్రతిభకు రాష్ట్ర ప్రభుత్వ పురస్కారం**

**-2025 ఉత్తమ జర్నలిస్టు అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం**

**-- 12 విభాగాల్లో పురస్కారాలు**

**-రూ.2 లక్షల నుంచి రూ.1 లక్ష వరకు నగదు పురస్కారాలు**

**-రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్**

**విజయవాడ, కదిలించే వార్త, సెప్టెంబరు 27:**

జర్నలిజం రంగంలో విశేష సేవలందిస్తూ, వృత్తిపరమైన ప్రతిభను కనబరిచిన పాత్రికేయులను ప్రోత్సహించి, వారి సేవలను గుర్తించి గౌరవించేందుకు 2025 సంవత్సరానికి 12 విభాగాల్లో ఉత్తమ జర్నలిస్టు అవార్డులు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ అవార్డులకు అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు ఆయా విభాగాలకు చెందిన జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ ఒక ప్రకటనలో తెలిపారు. ముందు తెలిపిన విధంగా సెప్టెంబర్ 28 లోగా ఉన్న గడువును 2026 అక్టోబర్ 05 వ తేదీ కి పొడిగించడం జరిగింది. అర్హత కలిగిన జర్నలిస్టులు తమ దరఖాస్తులను 2026 అక్టోబర్ 05 వ తేదీ సాయంత్రం 5.00 గంటలలోగా కింది చిరునామాకు పంపాలి. డైరెక్టర్, సమాచార పౌరసంబంధాల శాఖ, 2వ అంతస్తు, ఎన్టీఆర్ పరిపాలన భవనం, పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్, విజయవాడ -- 520013.

**-కమిటీ విచక్షణాధికారంతో ఎంపిక చేసే పురస్కారాలు**

కింది మూడు పురస్కారాలకు జర్నలిస్టుల నుంచి ప్రత్యేకంగా దరఖాస్తులు స్వీకరించకుండా, ఎంపిక కమిటీ తన విచక్షణాధికారంతో పురస్కార గ్రహీతలను ఎంపిక చేస్తుంది.

1. వి.ఆర్. నార్ల జీవిత సాఫల్య పురస్కారం 2. కొక్కు అహోబలరావు ఉత్తమ ఫోటో జర్నలిస్టు అవార్డు 3. మద్దూరి అన్నపూర్ణయ్య పేరిట రాష్ట్రంలోని చిన్న, మధ్యతరహా వార్తాపత్రికల సంపాదకులకు అందించే అవార్డు

**-దరఖాస్తుల ఆధారంగా కమిటీ ఎంపిక చేసే అవార్డులు**


1. కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు ఉత్తమ జర్నలిస్టు అవార్డు నగదు పురస్కారం: రూ.2 లక్షలు అర్హతలు: జర్నలిజం వృత్తిలో కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగి, వృత్తిపరమైన ప్రతిభను కనబరిచిన పూర్తికాలపు జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రచురితమవుతున్న పేరొందిన తెలుగు, ఆంగ్ల వార్తాపత్రికలు లేదా పీరియాడికల్స్ కోసం ఆంధ్రప్రదేశ్‌లో లేదా రాష్ట్రం వెలుపల పనిచేస్తున్న జర్నలిస్టులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. 2. ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డులు

**-గ్రామీణ జర్నలిజంలో విశేష ప్రతిభ కనబరిచిన ముగ్గురు జర్నలిస్టులకు ప్రముఖ పాత్రికేయుల పేర్లతో మూడు అవార్డులు అందజేస్తారు.**

ఖాసా సుబ్బారావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు ముట్నూరి కృష్ణారావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు మద్దుకూరి చంద్రశేఖరరావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు ఒక్కో అవార్డు నగదు పురస్కారం: రూ.1 లక్ష అర్హతలు: ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రచురితమవుతున్న తెలుగు, ఆంగ్ల దినపత్రికల్లో గ్రామీణ ప్రాంతాల్లో కనీసం 3 సంవత్సరాల అనుభవం కలిగిన పాత్రికేయులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. గ్రామీణ రిపోర్టింగ్‌లో విశేష అనుభవం గడించిన మాజీ జర్నలిస్టులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.. సావిత్రిబాయి పూలే ఉత్తమ మహిళా జర్నలిస్టు అవార్డు నగదు పురస్కారం: రూ.1 లక్ష అర్హతలు: రాష్ట్రంలో వెలువడే తెలుగు, ఆంగ్ల వార్తావత్రికలు లేదా పీరియాడికల్స్‌లో పనిచేస్తున్న మహిళా రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. 4. ఉత్తమ కార్టూనిస్టు అవార్డు నగదు పురస్కారం: రూ.1 లక్ష అర్హతలు: ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రచురితమవుతున్న తెలుగు, ఆంగ్ల దినపత్రికల్లో పనిచేస్తున్న కార్టూనిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చు. కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి. 5. అబుల్ కలాం ఆజాద్ ఉత్తమ ఉర్దూ జర్నలిస్టు అవార్డు

**-నగదు పురస్కారం: రూ.1 లక్ష**

అర్హతలు: ఉర్దూ పత్రికల్లో జర్నలిస్టుగా పనిచేస్తూ కనీసం 10 సంవత్సరాల అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఉర్దూ జర్నలిజానికి అందించిన సేవలు, గ్రామీణ ప్రాంతాల సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై చేసిన రిపోర్టింగ్, మొత్తం వృత్తిపరమైన పనితీరును ప్రామాణికంగా తీసుకుని అవార్డు గ్రహీతను ఎంపిక చేస్తారు. 6. ఉత్తమ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు అవార్డు నగదు పురస్కారం: రూ.1 లక్ష అర్హతలు: కనీసం 5 సంవత్సరాల అనుభవం కలిగి, ఆంధ్రప్రదేశ్‌లో ప్రసారమయ్యే ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లు, కేబుల్ నెట్‌వర్క్‌లలో పనిచేస్తున్న జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చు. దూరదర్శన్, రేడియోలో పనిచేస్తున్న జర్నలిస్టులు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. 7. ఉత్తమ వీడియో జర్నలిస్టు అవార్డు నగదు పురస్కారం: రూ.1 లక్ష అర్హతలు: కనీసం 5 సంవత్సరాల అనుభవం కలిగి, ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లలో పనిచేస్తున్న వీడియో జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఁరఖాస్తు విధానం -- ముఖ్య నిబంధనలు జర్నలిస్టులు తాము పనిచేస్తున్న సంస్థ, ఉద్యోగ వివరాలు, తమ అర్హతలకు సంబంధించిన పూర్తి వివరాలతో వ్యక్తిగతంగా దరఖాస్తు



చేసుకోవాలి. దరఖాస్తుతో పాటు కనీసం 5 వ్యాసాలు, వార్తా కథనాలు, ఫొటోలు, కార్టూన్లు లేదా వీడియో క్లిప్పింగ్స్ జతచేయాలి. అవి 2025 క్యాలెండర్ సంవత్సరంలో (01-01-2025 నుంచి 31-12-2025 వరకు) ప్రచురితమైనవి/ప్రసారమైనవి అయి ఉండాలి. వ్యాసాలు, వార్తా కథనాలు తదితర ఆర్టికల్స్‌ను ఫొటోకాపీల రూపంలో కూడా దాఖలు చేయవచ్చు. అవార్డు గ్రహీతల ఎంపికకు సంబంధించి ఎంపిక కమిటీదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు అనుమతించబడవు. ఏదైనా విభాగంలో తగిన సంఖ్యలో లేదా తగిన ప్రమాణాలతో దరఖాస్తులు అందలేదని కమిటీ భావించినట్లయితే, సంబంధిత అవార్డును ప్రకటించకుండా నిలిపివేసే అధికారం ఎంపిక కమిటీకి ఉంటుంది ఉత్తమ జర్నలిస్టు పురస్కారాలకు సంబంధించిన అర్హతలు, దరఖాస్తు విధానం, ఇతర నిబంధనలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలోని మీడియా రిలేషన్స్ వెబ్‌సైట్‌లో పరిశీలించవచ్చు: (https://mediarelations.ap.gov.in/media)

# టిటిడి బోర్డు నెంబర్ జన్మదిన శుభాకాంక్షలు సీనియర్ బిజెపి నాయకులు గోపీనాథ్ రెడ్డి



**తిరుపతి కదిలించే వార్త 27 సెప్టెంబర్**

తిరుపతిలో బిజెపి సీనియర్ నాయకులు టిటిడి బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి నాయకులు కలియుగ వెంకటేశ్వర స్వామి దివ్య ఆశీస్సులతో భాను ప్రకాష్ రెడ్డి మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ వారికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన వారిలో బిజెపి సీనియర్ నాయకులు గుండాల గోపీనాథ్, లోక ప్రభాకర్ నాయుడు, కరుణాకర్ రెడ్డి, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, అరుణ్ రాయల్, భాస్కర్, టిడిపి నాయకులు ఎన్వీ వెంకటేష్ తదితరులు

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి కమిషనర్

**తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 27 సెప్టెంబర్**



తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ జయకృష్ణ, ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సెప్టెంబర్ 28 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని తెలియజేశారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, వనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

## డాక్టర్ ఫయాజ్ -- డాక్టర్ కరీమున్నీసాల వలీమా వేడుకకు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి కదిలించే వార్త సెప్టెంబర్ 27**

రాయచోటిలోని నా= ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన డాక్టర్ షేక్ మహమ్మద్ ఫయాజ్ -- డాక్టర్ సయ్యద్ కరీమున్నీసా గారి వలీమా వేడుకకు రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను కలసి ఆత్మీయంగా శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీస్సులు అందజేశారు. అల్లాహ్ ఆశీస్సులతో నూతన దంపతుల జీవితం ఆయురారోగ్యాలు, ఆనందం, సంతోషం, సకల సౌఖ్యాలతో నిండి ఉండాలని, వారి దాంపత్య జీవితం ప్రేమానురాగాలతో చిరకాలం సంతోషంగా సాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ వలీమా వేడుకలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సన్నిహితులు, ప్రముఖులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు

## విరూపాక్షమ్మ బోనాల విందులో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి కదిలించే వార్త సెప్టెంబర్ 27**

రాయచోటి మండలం,శిబ్యాల గ్రామం, కొత్తవండ్లపల్లెలో సురేంద్ర రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, నాగిరెడ్డిలు ఏర్పాటు చేసిన విరూపాక్షమ్మ వారి బోనాల సందర్భంగా నిర్వహించిన విందు కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండివల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు మంత్రి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## పి.జి.ఆర్.ఎస్ పై క్యూ.ఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయండి

**అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, సెప్టెంబర్ 27 :**




ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)పై ప్రజలు తమ స్పందన తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను మరింత పారదర్శకత, జవాబుదారీతనం దిశగాను, నిరంతర అభిప్రాయ సేకరణ చేసి పౌరుల సంతృప్తిని మెరుగు పరచడం, వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. పి.జి.ఆర్.ఎస్ కేంద్రాలను సందర్శించే పౌరుల నుండి అభిప్రాయాన్ని సేకరించేందుకు జిల్లా, మండల స్థాయి పి.జి.ఆర్.ఎస్ కేంద్రాలలో, వివిధ మాధ్యమాల్లో ప్రజల అభిప్రాయ సేకరణకు క్యూ.ఆర్ కోడ్‌ను ప్రదర్శించాలని నిర్ణయించడం జరిగిందని చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా, మండల స్థాయి పి.జి.ఆర్.ఎస్ కేంద్రాల ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలలో క్యూ.ఆర్ కోడ్ ప్రముఖంగా ప్రదర్శించాలని ఆదేశించారు. క్యూ.ఆర్ కోడ్‌ను స్పష్టంగా, కంటికి కనిపించే పరిమాణంలో ముద్రించి, ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పౌరులు పి.జి.ఆర్.ఎస్ సేవలను పొందిన వెంటనే తమ మొబైల్ ఫోన్‌ల ద్వారా క్యూ.ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాన్ని సమర్పించవచ్చని చెప్పారు. ఎక్కువ సంఖ్యలో పౌరులు భాగస్వామ్యం అయ్యే విధంగా నోటీసు బోర్డులు, హెల్ప్ డెస్క్‌లు, ఫిర్యాదుల కౌంటర్లు, తదితర ప్రదేశాల్లో పెట్టాలని సూచించారు. – క్యూ.ఆర్ కోడ్ వలన ప్రజల స్పందన అధికారిక పి.జి.ఆర్.ఎస్ పోర్టల్ https://pgrs.ap.gov.in/Home/QRGrievance Feedback కు చేరుతుందని అన్నారు.– అర్జీల స్థితిగతులు తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ ను వినియోగించుకోవాలని, తమ అభిప్రాయాలను తెలియజేస్తూ మరింత మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ప్రతీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, మండల కార్యాలయాల్లోనూ నిర్వహించే పి.జి.ఆర్.ఎస్ లో అర్జీలు అందించండి, వాటిపై మీ స్పందన క్యూ.ఆర్ కోడ్ ద్వారా తెలియజేయండి అని కోరారు.

## రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి సురక్షింతంగా గమ్యం చేరండి

- జిల్లా ఎస్పీ పి.జగదీష్





అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, సెప్టెంబర్ 27 :

రోడ్డు ప్రమాదాల నియంత్రణ, ప్రజల ప్రాణ రక్షణే ధ్యేయంగా ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని జిల్లా ఎస్పీ పి. జగదీష్ IPS పిలుపునిచ్చారు. ప్రయాణాల్లో కొద్దిపాటి నిర్లక్ష్యం కుటుంబాలకు తీరని శోకాన్ని మిగులుస్తుందని, నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారంతా సీట్‌బెల్ట్ పెట్టుకోవాలని ఎస్పీ స్పష్టం చేశారు. రాంగ్ రూట్‌లో ప్రయాణించడం అత్యంత ప్రమాదకరమని, ఇటువంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ సంభాషణలు పూర్తిగా నిషేధించాలని, అది ప్రాణాంతకమని పేర్కొన్నారు. అధిక వేగం, మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం వంటి నిర్లక్ష్య చర్యలకు దూరంగా ఉండాలన్నారు. రోడ్డు భద్రత ఉల్లంఘనలపై ఇప్పటికే చట్టపరంగా చర్యలు తీసుకున్నామని, ఉల్లంఘనదారులకు ఫైన్లు వేసినట్లు తెలిపారు

## రేపు 28న రేవెన్యు భవన్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

-అర్జీలను "meekosam.ap.gov.in" వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చు

- అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు

- జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్



పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,సెప్టెంబర్ 27:

శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలో గల రెవెన్యూ భవన్ (ఎన్.ఆర్. శంకరన్ హాల్) లో రేపు జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుంది. ఈ నెల 28న సోమవారం ఉదయం శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు ంల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా రేవెన్యు భవన్కు వచ్చే అవసరం లేకుండా "ఎపవనిశీయిఎ.ఖజూ.స్రశీజ.అఅ" లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చన్నారు.

## వివాహ మహోత్సవాన్ని హాజరైన ఉమామహేశ్వర నాయుడు...





కళ్యాణదుర్గం నియోజకవర్గం, కదిలించే వార్త, సెప్టెంబర్ 27 :

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు మండల కేంద్రానికి చెందిన వైఎస్ఆర్టియుసి నాయకుడు బాబు ఆహ్వానం మేరకు వారి కుమారుడు బాబాజాన్ వెడ్స్ గౌసియా భాను వివాహ మహోత్సవానికి ఎస్.ఎల్.ఎన్ కళ్యాణ మండపంలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు మరియు కంబదూరు మండల టౌన్ కన్వీనర్ వెంకటప్ప,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తిమ్మరాయుడు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి తలారి సత్యప్ప, బూత్ విభాగం కార్యదర్శి నీలి శంకరప్ప, జిల్లా డాక్టర్ల విభాగం అధ్యక్షులు బొమ్మయ్య, తిమ్మగానిపల్లి మల్లికార్జున, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు దాదు, నియోజకవర్గ ఆర్డిఐ అధ్యక్షులు కిరణ్, మాజీ ఎంపిటిసి మీసేవ కుమార్, మాజీ కో ఆప్షన్ మెంబెర్ ఫయాజ్,మాజీ ఎంపీటీసీ మల్లేష్, వెంకటేష్, మండల మైనార్టీ సెల్ బాబు, ఖాజా, రామస్వామి, మధు, ఫణి, మల్లి తదితరులు పాల్గొన్నారు...

# గుత్తిలో నూతన న్యాయస్థానం ప్రారంభోత్సవ కార్యక్రమం...



గుత్తి, కదిలించే వార్త, సెప్టెంబర్ 27:

ం జిల్లా పరిధిలోని గుత్తి పట్టణంలో 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్ కం జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జస్టిస్నాగిల్ వారి చేతుల మీదుగా ఈ న్యాయస్థానం డిజిటల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి మరియు అనంతపురం జిల్లా పరిపాలన న్యాయమూర్తి శ్రీమతి జస్టిస్ బి.ఎస్. భానుమతి, గౌరవ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె. సురేష్ రెడ్డి , జస్టిస్ గుణరంజన్ గారు తదితరులు హాజరయ్యారు. అలాగే ఈ కార్యక్రమంలో అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ .ఈ. భీమారావు, vi అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ ఎం శంకర్రావు, సీనియర్ సివిల్ జడ్జి శ్రీ.ఎం .కాశీ విశ్వనాథ ఆచారి, జె ఎఫ్ ఎం సి శ్వేత గారు, గుత్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి .శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

-ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులకు ంఘన స్వాగతం లభించింది.

గౌరవ హైకోర్టు న్యాయమూర్తి శ్రీమతి జస్టిస్ బి.ఎస్ భానుమతి మాట్లాడుతూ నూతన న్యాయస్థానం డిజిట ప్రారంభంతో గుత్తి ప్రాంత ప్రజలకు న్యాయ సేవలు మరింత సులభతంగా కావడంతో పాటు న్యాయ పరిపాలనలో ఆధునిక సాంకేతికత వినియోగం మరింతగా విస్తృతం కానున్నదని తెలిపారు. న్యాయస్థానాల ద్వారా కక్షిదారులకు ఇబ్బందులేకుండా సాధ్యమైనంతగా కేసులు తగ్గించి న్యాయ సేవలను వేగవంతం చేయడమే న్యాయస్థానాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఉమ్మడి జిల్లా కదిరి ప్రాంతంలో నిన్నటి రోజున కొత్తగా నిర్మించిన రెండో, మూడో అదనపు మెజిస్ట్రేట్ కోట్ల భవనాలను గౌరవ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జస్టిస్ లిసాకిల్ చేతుల మీదుగా వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. అంతకుముందు గౌరవ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సురేష్ రెడ్డి మరియు జస్టిస్ గుణరంజన్ లు వేరువేరుగా మాట్లాడుతూ గత రెండు రోజులుగా ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగాకదిరి,గుత్తి ,తాడిపత్రి ప్రాంతంలో నూతన కోర్టులను ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. నూతనంగా జిల్లాలో 17 అదనపు కోర్టులో మంజూరు అయ్యాయని ఇందులో భాగంగా నేడు గుత్తిలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా న్యాయమూర్తులు మరియు న్యాయవాదులు కక్ష దారులను దృష్టిలో ఉంచుకొని సత్వరమే కేసులు పరిష్కారం అయ్యేందుకు చరవ చూపాలని సూచించారు. కేసుల సంఖ్యను తగ్గించాలన్న ఉద్దేశంతో ఉన్నత న్యాయస్థానాలకు అదనపు కోర్టులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమం అనంతరం కోర్టు ప్రాంగణంలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కల నాటే కార్యక్రమంలో ముఖ్య అతిథులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పీర్యాటక సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రీతి ఒక్కరిపై ఉంది



-తిమ్మమ్మ మర్రిమాను వద్ద ఘనంగా 'ప్రపంచ పర్యాటక దినోత్సవం'

-బొటానికల్ గార్డెన్ శిలాఫలకం ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్,జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్,కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

-విశేషంగా ఆకట్టుకున్న 'ఎకో అండ్ హెరిటేజ్ వాక్', సాంస్కృతిక ప్రదర్శనలు

కదిరి, కదిలించే వార్త,సెప్టెంబర్,27:

తరతరాల మన వారసత్వ, పర్యాటక సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్,జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్,కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పిలుపునిచ్చారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం కదిరి నియోజకవర్గం గూటిబైలు గ్రామం వద్దగల ప్రపంచ ప్రఖ్యాత 'తిమ్మమ్మ మర్రిమాను' (గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్) ప్రాంగణంలో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్,జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్,కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, పర్యాటక శాఖ అధికారి నరసయ్య, అటవీ శాఖ అధికారి చక్రపాణి తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా తిమ్మమ్మ మర్రిమాను ప్రధాన ద్వారం వద్ద సందర్శకుల సౌకర్యార్థం 'ఆస్క్ ఏఐ' (Ask AI) యాప్ను అతిథులు ఆవిష్కరించారు. అనంతరం




రంగుల బెలూన్లను గాలిలోకి ఎగురవేసి వేడుకలను ప్రారంభించారు. తిమ్మమ్మ మర్రి నుండి ఈశ్వరమలై వరకు నిర్వహించిన 'ఎకో అండ్ హెరిటేజ్ వాక్' లో కీలుగుర్రాలు, గురవయ్యల నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అధికారులు, విద్యార్థులు, పర్యాటకులు ఉత్సాహంగా ఈ వారసత్వ నడకలో పాల్గొన్నారు. బొటానికల్ గార్డెన్కు శంకుస్థాపన: ఈశ్వరమలై వద్ద నూతనంగా ఏర్పాటు చేయనున్న బొటానికల్ గార్డెన్ శిలాఫలాకాన్ని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆవిష్కరించారు. సీమ ప్రాంతానికి చెందిన అరుదైన ఔషధ, వృక్ష జాతులను ఇక్కడ పెంచి పర్యాటకులకు, విద్యార్థులకు పర్యావరణ విజ్ఞానాన్ని అందించనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ... "పుట్టపర్తి ప్రశాంతి నిలయం, తిమ్మమ్మ మర్రిమాను వంటి ప్రదేశాలు ప్రపంచ పర్యాటక పటంలో శ్రీ సత్యసాయి జిల్లాకు గర్వకారణంగా నిలిచాయి. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నాం." జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ... విద్యార్థులు చారిత్రక సంపదపై అవగాహన పెంచుకోవాలని జేసీ కోరగా, తిమ్మమ్మ మర్రిమానుతో పాటు వేమన సమాధిని కూడా మరింత అభివృద్ధి చేస్తామని పర్యాటక, అటవీ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ... "తిమ్మమ్మ త్యాగానికి ప్రతిరూపమైన ఈ మర్రిమాను ఆరు వందల ఏళ్లుగా



మనకు నీడనిస్తోంది. ఈ ప్రకృతి సంపదను, కదిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ఆధ్యాత్మిక వైభవాన్ని భావి తరాలకు అందించాలంటే ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి. పర్యాటక ప్రాంతాలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దుదాం. ఇక్కడ ప్రతిరోజు సాయంత్రం సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగేలా అటవీ శాఖ చర్యలు తీసుకోవాలి." ప్రత్యేక ఆకర్షణలు: ధర్మవరానికి చెందిన బాబు బాలాజీ, మానస బృందం ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు, పర్యాటక శాఖ ఏర్పాటు చేసిన 'తిమ్మమాంబ సెల్ఫీ పాయింట్' సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పర్యాటక శాఖ రూపొందించిన 'కాఫీ టేబుల్ బుక్' ను అతిథులు ఆవిష్కరించారు. పర్యాటక, చారిత్రక రంగానికి సేవలుందించిన ప్రముఖులను ఘనంగా సత్కరించడంతో పాటు, విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కళావతి, పర్యాటక శాఖ అధికారి ప్రతాప్, తహశీల్దార్ లక్ష్మమ్మ, తిమ్మమాంబ ఆలయ కమిటీ చైర్మన్ వెంకటనారాయణ, ఎంపీడీఓ పార్థసారథి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గూటిబైలు గ్రామస్తులు విశేషంగా పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా కార్యదర్శి నల్లప్ప ఆరోగ్య పరిస్థితి నేపథ్యంలో సెప్టెంబర్ 28 కరువు ధర్నా వాయిదా

-కరువు జీపు యాత్రలో జిల్లాలో తీవ్ర కరువు పరిస్థితులు వెలుగులోకి

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 27:

సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ. నల్లప్ప ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని సెప్టెంబర్ 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించాల్సిన కరువు ధర్నా కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గం ప్రకటించింది. కరువు జీవు యాత్రలో భాగంగా పెద్దపప్పూరు మండలంలో రైతులతో మాట్లాడుతున్న సమయంలో ఓ. నల్లప్ప అనారోగ్యానికి గురయ్యారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. ఆయన ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ముందుగా నిర్ణయించిన ధర్నాను వాయిదా వేయాలని జిల్లా కార్యదర్శివర్గం నిర్ణయించింది. ధర్నా నిర్వహించే తదుపరి తేదీని త్వరలో ప్రకటిస్తామని తెలిపింది. ఇదిలా ఉండగా, జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితుల వాస్తవ పరిస్థితిని తెలుసుకునేందుకు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 25, 26, 27 తేదీల్లో రెండు బృందాలుగా కరువు జీపు యాత్రలు నిర్వహించారు. మూడు రోజులపాటు జిల్లాలోని 32 మండలాల్లో పర్యటించి రైతులు, వ్యవసాయ కార్మికులు, కూలీలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. జీపు యాత్రలో జిల్లాలో కరువు తీవ్రత స్పష్టంగా కనిపించిందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గం తెలిపింది. వర్షాలు లేక పంటలు దెబ్బతినడం, సాగు చేసిన పంటలు ఎండిపోవడం, బోర్లు ఎండిపోవడం, సాగునీటి సమస్య తీవ్రతరం కావడం, వ్యవసాయ పనులు లేక కూలీలకు ఉపాధి కరువవడం వంటి పరిస్థితులు అనేక ప్రాంతాల్లో కనిపించాయని పేర్కొంది. రైతులు పెట్టుబడులు పెట్టి పంటలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని, వ్యవసాయంపై ఆధారపడిన కూలీ కుటుంబాలకు జీవనోపాధి సంక్షోభంగా మారిందని తెలిపింది. జిల్లాలో కరువు పరిస్థితులు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో 32 మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని, రైతులు, వ్యవసాయ కార్మికులు, కూలీలను ఆదుకునేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతివదికన కరువు సహాయక చర్యలు చేపట్టాలని సిపిఎం



జిల్లా కార్యదర్శివర్గం డిమాండ్ చేసింది. కరువు ప్రభావిత ప్రాంతాల్లో వంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు తగిన పరిహారం అందించాలని, ఉపాధి కోల్పోయిన వ్యవసాయ కార్మికులు, కూలీలకు ఉపాధి కల్పించే చర్యలు చేపట్టాలని కోరింది. పత్రికా విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. నాగేంద్ర కుమార్, బాల రంగయ్య, బి. శ్రీనివాసులు, వి. రాంరెడ్డి, కృష్ణమూర్తి, ఆర్. చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు రామాంజనేయులు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు ఉద్యోగుల మూడు రోజుల సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు

-ఐదు రోజుల బ్యాంకింగ్పై ఇక కాలయాపన వద్దు

- కుదిరిన ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలి

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 27 :

అనంతపురం: ఐదు రోజుల బ్యాంకింగ్ను వెంటనే అమలు చేయాలని, బ్యాంకు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్బీయూ) పిలుపునిచ్చిన సెప్టెంబర్ 28, 29, 30 తేదీల మూడు రోజుల దేశవ్యాప్త బ్యాంకు సమ్మెకు అనంతపురం జిల్లా సీఐటీయూ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. బ్యాంకు ఉద్యోగుల పోరాటాన్ని నీరుగార్చేందుకు కాలయాపన చేయడం, చర్చల పేరుతో సమస్యను సాగదీయడం మానుకుని ప్రభుత్వం వెంటనే ఐదు రోజుల బ్యాంకింగ్ను అమలు చేయాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. 2024 మార్చి 8న కుదిరిన ద్వైపాక్షిక సెటిల్మెంట్/జాయింట్ నోట్లో ఐదు రోజుల బ్యాంకింగ్కు సంబంధించిన అంశం ఉన్నప్పటికీ, దాని అమలులో కేంద్ర ప్రభుత్వం జాప్యం చేయడం ఉద్యోగులను మరోసారి సమ్మె బాట పట్టించింది. ఇప్పటికే సెప్టెంబర్ 11న దేశవ్యాప్త సమ్మె నిర్వహించినప్పటికీ, ఐదు రోజుల బ్యాంకింగ్పై స్పష్టమైన నిర్ణయం రాకపోవడంతో సెప్టెంబర్ 28--30 మూడు రోజుల సమ్మెకు యూఎఫ్బీయూ పిలుపునిచ్చింది. సెప్టెంబర్ 22న జరిగిన చర్చల్లో కూడా స్పష్టమైన పరిష్కారం రాకపోవడంతో సమ్మె కొనసాగుతుందని యూఎఫ్బీయూ ప్రకటించింది. బ్యాంకు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం ఇకనైనా దాటవేత ధోరణిని విడనాడాలి. ఉద్యోగ సంఘాలతో అర్థవంతమైన చర్చలు జరిపి, కుదిరిన ఒప్పందాలను గౌరవించి ఐదు రోజుల బ్యాంకింగ్ను వెంటనే అమలు చేయాలి. ఉద్యోగుల న్యాయమైన హక్కులను సాధారణ పరిపాలనా నిర్ణయాల పేరుతో వాయిదా వేయడం తగదు. బ్యాంకింగ్ వ్యవస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల హక్కులు, వని పరిస్థితులు, సామాజిక భద్రతతో పాటు ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించాలంటే ఉద్యోగ సంఘాలతో వరస్పర చర్చలు, ఒప్పందాల అమలు అత్యంత అవసరం. ఉద్యోగుల ఐక్యతను పరీక్షించాలనుకుంటే ఉద్యమం మరింత ఉధృతమవుతుందని కేంద్ర ప్రభుత్వం గుర్తించాలి.




అనంతపురం జిల్లాలోని అన్ని స్థాయిల సీఐటీయూ కమిటీలు బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సంఘీభావంగా నిలవాలని, సెప్టెంబర్ 28--30 తేదీల్లో నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో పాల్గొని సమ్మెకు మద్దతు తెలియజేయాలని జిల్లా సీఐటీయూ పిలుపునిచ్చింది.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఏపీ పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు.

అనంతపురం, కదిలించే వార్త, సెప్టెంబర్ 27 :

ఆచార్య కొండా లక్ష్మణ్ గారు స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది అన్నారు పద్మశాలి--చేనేత వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన సామాజిక ఉద్యమకారుడు అని తెలిపిన ఏపీ పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు అన్నారు. ఈ సందర్భంగా పోతుల లక్ష్మీనరసింహులు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ గారు 1915 సెప్టెంబర్ 27న వాంకిడిలో జన్మించారని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో, 1942లో మహాత్మా గాంధీ స్ఫూర్తితో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలోనూ చురుకుగా పాల్గొన్నారు. న్యాయ విద్యను అభ్యసించి, నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్న వ్యక్తుల తరఫున న్యాయపరంగా వాదించారు. రాజకీయ ప్రస్థానం:1952లో అసిఫాబాద్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అనంతరం డిప్యూటీ స్పీకర్గా, మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 1969 తెలంగాణ ఉద్యమం: ప్రత్యేక తెలంగాణ కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేసి ఉద్యమానికి మద్దతు తెలిపారు. ఇది ఆయన రాజకీయ జీవితంలో కీలక ఘట్టంగా నిలిచింది. పద్మశాలి, చేనేత సంక్షేమం కోసం పాటుపడ్డారు.చేనేత కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన ఆయన చేనేత కార్మికుల సమస్యలు, విద్య, సామాజిక అభివృద్ధి, సంఘటిత శక్తి కోసం కృషి చేశారు. వర్ధమాలి హాస్టల్ ఏర్పాటుకు కూడా ఆయన కృషి చేసినట్లు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం చివరి దశ వరకు తన వంతు కృషి చేశారు. అయితే 2012లో ఆయన మరణించే సమయానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడలేదు. బడుగు, బలహీన వర్గాల హక్కులు, సామాజిక సమానత్వం, ప్రజాస్వామిక విలువల కోసం ఆయన జీవితాంతం పనిచేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ గారి ప్రత్యేకత ఏమిటంటే పద్మశాలి/చేనేత కుటుంబ నేపథ్యం నుంచి ఎదిగి, వ్యక్తిగత రాజకీయ వదవులకంటే సామాజిక సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చిన నాయకుడిగా ఆయనను చేనేత సమాజం గుర్తిస్తుంది. చేనేత కార్మికుల సంక్షేమం, విద్య, సంఘటిత శక్తి వంటి అంశాలపై ఆయన చేసిన కృషి నేటికీ ప్రస్తావించబడుతోంది. ఆయన జీవితాన్ని మూడు మాటల్లో చెప్పాలంటే: "పోరాటం -- త్యాగం -- సామాజిక న్యాయం." అని కొనియాడారు.



## బిజినెస్

# ఎన్‌పీ ఎస్ స్వస్థ్య స్కీమ్

## పీఎఫ్ఆర్డీఏ కొత్త మార్గదర్శకాలివే

పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (పీఎఫ్ఆర్డీఏ).. నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్) కింద ఎన్‌పీఎస్ స్వస్థ్య కోసం ఇటీవల కార్యాచరణ మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ పథకం ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాలతో రిటైర్మెంట్ సేవింగ్స్‌కు పెద్దపీట వేస్తున్నది. అందుకే ఓ సూపర్ టాప్-అప్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ తప్పనిసరి. ఎన్‌పీఎస్‌కు అర్హత ఉన్నవారు ఎవరైనా పీఎఫ్ఆర్డీఏ షరతులు, మార్గదర్శకాలకు లోబడి ఎన్‌పీఎస్ స్వస్థ్యలో చేరవచ్చు. ఇందులో రెండు భాగాలుంటాయి. ఒకటి పెట్టుబడి ఖాతా, మరొకటి బీమా పాలసీ ఉంటాయి.

తొలి చందా తప్పనిసరిగా మొదటి సంవత్సరం బీమా ప్రీమియంను కవర్ చేసేలా ఉండాలి. ఎన్‌పీఎస్ స్వస్థ్య ఖాతాలో ఏటా కనీసం రూ.1,000 పెట్టుబడి పెట్టాలి. పెట్టుబడి కోసం చందా చెల్లించే ప్రతిసారి మీ ఖాతాకు కనీసం రూ.10 పెంచుకుంటూపోవాలి.

18-40, 40-60, 60-70 ఏండ్లవారికి వేర్వేరు ప్రీమియంలు. ప్రీమియం, పాలసీ షరతులకు లోబడి 85 ఏండ్లదాకా పొడిగించుకోవచ్చు. అలాగే హెల్త్ బెనిఫిట్ అడ్మినిస్ట్రేటర్ కోసం రూ.200 వార్షిక నిర్వహణ చార్జీ చెల్లించాలి. పన్నులు అదనం.

రూ.1 లక్ష, రూ.5 లక్షలు, రూ.10 లక్షలు, రూ.30 లక్షల ఆరోగ్య బీమా ఆప్షన్లుంటాయి. వీటికి ప్రీమియంలు వరుసగా రూ.10,000, రూ.50,000, లక్ష రూపాయలు, రూ.3 లక్షలుగా ఉంటాయి. కనీస కార్పస్ రూ.25,000.




పేర్కొన్న వైద్య ఖర్చుల కోసం పాక్షిక ఉపసంహరణలకు వీలుంటుంది. హెల్త్‌కేర్ విత్‌డ్రాయల్స్ కోసం ఎలాంటి వెయింటింగ్ పీరియడ్ ఉండదు. సాధారణ, ప్రీమెచ్యూర్ ఎగ్జిట్‌లతోపాటు, నగదు చెల్లించకపోతే, సబ్‌స్క్రైబర్ చనిపోతే ఎన్‌పీఎస్ స్వస్థ్య ఖాతా క్లోజ్ అవుతుంది.

స్టాండర్డ్ పాలసీలో ఫ్యామిలీ ఫ్లోటర్ కింద సబ్‌స్క్రైబర్‌తోపాటు, వారి భాగస్వామి, ఇద్దరు సంతానానికి (పిల్లలు) ఆరోగ్య బీమా కవరేజీ ఉంటుంది. సబ్‌స్క్రైబర్ తల్లిదండ్రులకు మాత్రం వర్తించదు.

### ఇంటి కోసం ఎంత?

**అర్హత, మారిన నిబంధనలు ఏమిటి?**



ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) సభ్యులు ఇంటి సంబంధిత అవసరాల కోసం తమ ఈపీఎఫ్ ఖాతా నుంచి నగదును ఉపసంహరించుకోవచ్చు. ఇటీవలి ఈపీఎఫ్‌వో మార్గదర్శకాల ప్రకారం.. సభ్యత్వం పొంది ఏడాది దాటితే అందుబాటులో ఉన్న మొత్తం నిధిలో నిబంధనలకు లోబడి 75 శాతం వరకు వెనుకకు తీసుకోవచ్చు. ఈ సొమ్మును ఇంటి కొనుగోలు, నిర్మాణం, మరమ్మతులు, నవీకరణ, ఇప్పటికే ఉన్న గృహ రుణాన్ని తీర్చేందుకు వాడుకోవచ్చు. అలాగే ఈపీఎఫ్‌వో సంస్కరణల్లో భాగంగా మారిన నిబంధనల ప్రకారం ఈపీఎఫ్ సభ్యులు తమ ఉద్యోగ జీవితకాలంలో గరిష్ఠంగా ఐదుసార్లు ఇంటి కోసం నగదు ఉపసంహరణలు చేసుకోవచ్చు.

**సరళతర విధానం**

గతంలో ఉన్న 13 రకాల పాక్షిక ఉపసంహరణ నిబంధనలను ఇప్పుడు ఒకే సమగ్రమైన, సరళీకృత విధానంలోకి విలీనం చేశారు. మునుపు సభ్యుడు నగదు ఉపసంహరించుకుంటే ఉద్యోగి చందా, వడ్డీ ఆదాయంలో నుంచి మాత్రమే వచ్చేది. ఇప్పుడు సంస్థ చెల్లించే చందాలో నుంచి కూడా నగదును ఇస్తుండటం గమనార్హం. దీంతో మరింత నగదు చేతికి అందుతున్నది. అలాగే అనారోగ్యంబారినపడ్డ సభ్యులు వైద్య ఖర్చుల నిమిత్తం ఉపసంహరణలకు దరఖాస్తు చేసుకుంటే ఎలాంటి పరిమితులూ లేవు. మిగతా అవసరాలకు మాత్రం పరిమితులున్నాయి.

**మిగతా అవసరాల్లో..**

వైద్య ఖర్చులు: వ్యక్తిగత లేదా కుటుంబ సభ్యుల వైద్య ఖర్చుల కోసం ఈపీఎఫ్ సభ్యులు ఖాతా నుంచి నగదును ఎన్నిసార్లైనా తీసుకోవచ్చు. అయితే ఈ మేరకు వర్తించే ఈపీఎఫ్ నిబంధనలకు లోబడి క్లెయిమ్‌ల పరిష్కారం ఉంటుంది. చదువుల ఫీజులు: తమ లేదా పిల్లల చదువు ఖర్చుల కోసం కూడా ఈపీఎఫ్ నగదును వెనుకకు తీసుకోవచ్చు. సభ్యత్వం కాలవ్యవధిలో 10సార్లు ఈ అవకాశం ఉంటుంది.

పెండ్లి కోసం: తమ లేదా అర్హులైన కుటుంబ సభ్యుల వివాహ ఖర్చుల నిమిత్తం సభ్యులు ఈపీఎఫ్ సొమ్మును తీసుకోవచ్చు. అయితే సభ్యత్వకాలంలో ఇందుకు ఐదుసార్లు మాత్రమే వీలున్నది.

ఇతరాలు: కేంద్ర ట్రస్టీల బోర్డు ప్రకటించిన ప్రత్యేక పరిస్థితుల్లోనూ ఈపీఎఫ్ అడ్వాన్స్‌ల కోసం సభ్యులు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఒక ఆర్థిక సంవత్సరంలో రెండుసార్లు మాత్రమే ఇందుకు అవకాశం ఉంటుంది.

హౌసింగ్ కోసం ఈపీఎఫ్ అడ్వాన్స్ ఎంత?

ప్రస్తుత ఈపీఎఫ్‌వో నిబంధనల ప్రకారం సభ్యులు తమ బ్యాలెన్స్‌లో 75 శాతం వరకు తీసుకోవచ్చు

అవసరాలు

ఇల్లు, ఫ్లాట్ లేదా స్థలం కొనుగోలుకు ఇంటి నిర్మాణానికిగృహ రుణం తీర్చడానికిమరమ్మతులు, ఇల్లు నవీకరణకు

అర్హత

ఈపీఎఫ్ సభ్యత్వం వచ్చిన 12 నెలల తర్వాత అర్హులు

ఎన్నిసార్లు?

సభ్యత్వ కాలంలో గరిష్ఠంగా ఐదుసార్లు

ఈపీఎఫ్‌వో మెంబర్ పోర్టల్ ద్వారా ఫామ్ 31 సమర్పించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు

# నయా 'ఎఫ్‌డీ' క్రెడిట్ కార్డ్

ఎస్బీఐ కార్డ్ ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ) ఆధారిత సెక్యూర్డ్ క్రెడిట్ కార్డులను పరిచయం చేసింది. ఎస్బీఐ యోనోపై ఇవి అందుబాటులో ఉంటాయి. కావాలనుకునే ఖాతాదారులు దర ఖాస్తు చేసుకోవచ్చు. ఇక వీటిలో ఎలైట్, ప్రైమ్, సింప్లీక్లిక్, సింప్లీసేవ్ అనే నాలుగు రకాల కార్డులున్నాయి. అయితే ఎలైట్, ప్రైమ్ కార్డులు ప్రీమియం కార్డ్ ఆప్షన్లుగా ఉన్నాయి. అలాగే ఆన్‌లైన్ షాపింగ్ ప్రయోజనాలను కొరుకునేవారి కోసం సింప్లీక్లిక్, రోజువారి ఖర్చులు-ఆదా ప్రయోజనాల కోసం సింప్లీసేవ్ కార్డులను రూపొందించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ)లో ఎఫ్‌డీ ఖాతా ఉన్నవారు ఎస్బీఐ యోనో యాప్ ద్వారా ఈ సెక్యూర్డ్ అడ్వాంటేజ్ ఎస్బీఐ కార్డ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. పూర్తిగా పేపర్‌లెస్ అప్లికేషన్ ఇది. అంతా ఆన్‌లైన్‌లోనే జరిగిపోతుంది. ఇక మీరు తీసుకునే క్రెడిట్ కార్డుకు సెక్యూరిటీగా మీ ఎఫ్‌డీ ఉంటుంది. కాబట్టి రెగ్యులర్ అన్‌సెక్యూర్డ్ క్రెడిట్ కార్డుకు ఇది పూర్తిగా భిన్నం. సంప్రదాయ క్రెడిట్ కార్డులను బ్యాంకులు.. ఆయా కస్టమర్ల క్రెడిట్ స్కోర్, ఆదాయం, రుణ చెల్లింపుల చరిత్ర, ఇతరత్రా అర్హతల ఆధారంగా ఇస్తాయి. అయితే ఈ సెక్యూర్డ్ క్రెడిట్ కార్డుల మంజూరుకు ఇందులో దేన్ని కూడా బ్యాంకులు చూడవు. మీరు చేసే ఎఫ్‌డీనే హామీగా మీకు ఈ క్రెడిట్ కార్డ్ వస్తుంది మరి. అయితే మీ ఎఫ్‌డీ ఆధారంగానే క్రెడిట్ కార్డ్ ఖర్చుల పరిమితి ఉంటుంది.




# గిల్, కోహ్లీ షో

## తొలి వన్డేలో భారత్ ఘనవిజయం

**సెంచరీలతో కదం తొక్కిన ప్రస్తుత, మాజీ సారథులు**

**మెరిసిన కుల్‌దీప్.. గ్రీవ్స్ పోరాటం వృథా**

**తిరువనంతపురం:** వన్డే ప్రపంచకప్ సన్నాహకాలను భారత్ ఘనంగా ఆరంభించింది. సొంతగడ్డపై వెస్టిండీస్‌తో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడుతున్న భారత్.. ఆదివారం తిరువనంతపురం వేదికగా జరిగిన తొలి వన్డేలో ప్రత్యర్థిపై 8 వికెట్ల తేడాతో భారీ విజయాన్ని నమోదుచేసింది. 'ఛేదనలో మొనగాడు' విరాట్ కోహ్లీ (88 బంతుల్లో 10 ఫోర్లు, 9 సిక్స్‌లతో 139 నాటౌట్) కెరీర్‌లో 86వ (మూడు ఫార్మాట్లలో కలిపి) సెంచరీతో చెలరేగిన వేళ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (108 బంతుల్లో 13 ఫోర్లు, 1 సిక్స్‌తో 110) సారథిగా రెండో శతకాన్ని బాదడంతో విండీస్ నిర్దేశించిన 296 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా 41.4 ఓవర్లలోనే రెండు వికెట్లే కోల్పోయి ఛేదించింది. మొదట కరీబియన్ జట్టుకు జస్టిన్ గ్రీవ్స్ (108 బంతుల్లో 12 ఫోర్లతో 101) సెంచరీ చేయగా జాన్ క్యాంప్‌బెల్ (62), అమిర్ జాంగూ (53 నాటౌట్) రాణించడంతో 295/7 స్కోరు చేయగల్గింది. భారత బౌలర్లలో కుల్‌దీప్ యాదవ్ (4/40)కు నాలుగు వికెట్లు దక్కాయి. అతడికే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఈనెల 30న గువాహతి వేదికగా రెండో వన్డే జరుగుతుంది.

**తాజా, మాజీ కెప్టెన్ల జోరు**

భారత టాపార్డర్ జూలు విదిల్చడంతో విండీస్ లక్ష్యం ఏమాత్రమూ సరిపోలేదు. తన మాజీ సారథులు రోహిత్ శర్మ (32), కోహ్లీతో కలిసి ప్రస్తుత కెప్టెన్ గిల్ రెచ్చిపోయాడు. ఇన్నింగ్స్‌ను నెమ్మదిగా ఆరంభించినా క్రీజులో కుదురుకున్నాక రోహిత్, గిల్ జోడీ జోరందుకోవడంతో ఆతిథ్య జట్టుకు శుభారంభమే దక్కింది. ఫోర్డె, అల్జారీ జోసెఫ్ ఓవర్లో డీప్ వికెట్ మీదుగా రోహిత్ కొట్టిన సిక్సర్లు ప్రేక్షకులను అలరించాయి. గిల్ సైతం బౌండరీలతో విరుచుకుపడగా పది ఓవర్లలో భారత్ వికెట్లేమీ నష్టపోకుండా 70 రన్స్ చేసింది. అయితే జోసెఫ్ 12వ ఓవర్లో బంతిని డీప్ స్కేర్ లెగ్‌లో ఆడబోయిన హిట్‌మ్యాన్.. ఆండ్రూ చేతికి చిక్కడంతో భారత్ తొలి వికెట్ కోల్పోయింది. అప్పటికే 40ల్లోకి వచ్చిన గిల్.. ఆ తర్వాత కోహ్లీ అండతో మరింతర రెచ్చిపోయాడు. ఛేజ్ ఓవర్లో



సింగిల్ తీసి ఫిఫ్టీ పూర్తిచేశాడు. ఇద్దరూ క్రీజులో సెట్ అయ్యాక విండీస్ బౌలర్లు, ఫీల్డర్లు వారి విన్యాసాలను దగ్గర్నుంచి చూడటం తప్ప వికెట్లు తీయాలన్న ఆలోచనే మరిచిపోయారా? అన్నట్టు వారి ఆట సాగింది. జోసెఫ్ బౌలింగ్‌లో కీపర్ తలమీదుగా సిక్స్‌తో పరుగుల వేట మొదలెట్టిన విరాట్.. 44 పరుగుల వద్ద ఉండగా అతడి బౌలింగ్‌లోనే సిక్స్‌తో అర్ధ శతకాన్ని పూర్తిచేశాడు. ఆ తర్వాత జోసెఫ్ విసిరిన 29వ ఓవర్లో రెండు బౌండరీలు బాదడంతో వన్డేల్లో 'రన్ మిషీన్' 15వేల పరుగుల మార్కును అందుకున్నాడు. ఆ తర్వాతి ఓవర్లోనే భారత అభిమానుల ఆనందాన్ని రెట్టింపు చేస్తూ సీల్స్ ఓవర్లో బౌండరీతో వన్డేల్లో గిల్ 11వ శతకం పూర్తవడమే గాక భారత్ స్కోరూ 200 పరుగులు దాటింది. శతకం పూర్తయ్యాక గిల్ నిష్క్రమణతో 151 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. గిల్ వెళ్లేసరికే 80ల్లోకి వచ్చిన విరాట్.. రుతురాజ్ (13)ను అవతలి ఎండ్‌లో ఉంచి లాంఛనాన్ని ముగించే బాధ్యతలు భుజానికెత్తుకున్నాడు. లాంగాన్‌లో చూడముచ్చటైన సిక్స్‌తో శతకానికి చేరువైన అతడు 94 రన్స్ వద్ద గుడకేశ్ బౌలింగ్‌లో ముందుకొచ్చి మరోసారి లాంగాన్‌లోనే సిక్స్‌తో వన్డేల్లో 55వ సెంచరీని నమోదుచేశాడు. సెంచరీ తర్వాత జోరు పెంచిన కోహ్లీ.. సిక్సులు, ఫోర్లతో లాంఛనాన్ని పూర్తిచేశాడు.

**గ్రీవ్స్ రాణించినా..**

విండీస్ ఇన్నింగ్స్‌లో ఆటంతా ఓపెనర్లదే. సిరాజ్, బుమ్రా వంటి ఫ్రంట్‌లైన్ బౌలర్లు లేని భారత బౌలింగ్‌ను క్యాంప్‌బెల్, గ్రీవ్స్ జోడీ ఉతికారేసింది. ఇద్దరూ మొదట్నుంచే దూకుడుగా ఆడటంతో స్కోరుబోర్డు పరుగులు పెట్టింది. బ్రార్, నితీశ్, ప్రసిద్ధ్.. ఏమాత్రం ప్రభావం చూపకపోయారు. రవీంద్ర జడేజా సైతం నిరాశపరిచాడు. అర్ధ శతకాల తర్వాత ఈ జోడీని 20వ ఓవర్లో ఎట్టకేలకు విడదీసిన కుల్‌దీప్ భారత్‌కు బ్రేక్ ఇచ్చాడు. క్యాంప్‌బెల్ ఔటయ్యాక విండీస్ ఇన్నింగ్స్ గాడి తప్పింది. కార్టీ (13)ని ప్రసిద్ధ్, కెప్టెన్ షై హోప్ (12)ను కుల్‌దీప్ పెవిలియన్‌కు పంపారు. నిలకడగా ఆడిన గ్రీవ్స్.. జడేజా బౌలింగ్‌లో సింగిల్‌తో తన వన్డే కెరీర్‌లో తొలి శతకాన్ని సాధించాడు. కానీ ఆ వెంటనే కుల్‌దీప్ బౌలింగ్‌లో వికెట్ల ముందు బలయ్యాడు. ఆఖర్లో అమిర్ మెరుపులతో పర్యాటక జట్టు మెరుగైన స్కోరు చేసింది.

**కోహ్లీ ఏ 15 వేలు**

వన్డేల్లో కోహ్లీ మరో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. వ్యక్తిగత స్కోరు 57 పరుగుల వద్ద ఉండగా అతడు 15 వేల పరుగుల మైలురాయిని అధిగమించాడు. తద్వారా ఈ ఫార్మాట్‌లో సచిన్ టెండూల్కర్ (18,426) తర్వాత ఈ ఘనత సాధించిన రెండో బ్యాటర్‌గా కోహ్లీ (15,080) రికార్డులకెక్కాడు.

9 ఈ మ్యాచ్‌లో కోహ్లీ కొట్టిన సిక్సులు. ఒక వన్డే మ్యాచ్‌లో ఇన్ని సిక్స్‌లు కొట్టడం అతడికి ఇదే ప్రథమం. శ్రీలం కపై 8 సిక్స్‌లు బాదాడు. 10 వెస్టిండీస్‌పై కోహ్లీ సెంచరీల సంఖ్య. ఒక జట్టుపై అత్యధిక సెంచరీలు చేసిన వారిలో అతడిదే అగ్రస్థానం. గతంలో శ్రీలంకపైనా ఈ ఘనత సాధించాడు. సచిన్, రోహిత్ (ఆస్ట్రేలియాపై 9) తదుపరి స్థానాల్లో ఉన్నారు.

సంక్షిప్త స్కోర్లు

వెస్టిండీస్: 50 ఓవర్లకు 295/7 (గ్రీవ్స్ 101, క్యాంప్‌బెల్ 62, కుల్‌దీప్ 4/40, ప్రసిద్ధ్ 2/60); భారత్: 41.4 ఓవర్లకు 300/2 (కోహ్లీ 139*, గిల్ 110, ఛేజ్ 1/64, జోసెఫ్ 1/81)

## స్పోర్ట్స్

### అబ్బాయిలకు వెండి.. అమ్మాయిలకు కాంస్యం




**సమర్‌కండ్:** ప్రతిష్టాత్మక చెస్ ఒలింపియాడ్‌లో డిఫెండింగ్ చాంపియన్ హోదాలో బరిలోకి దిగిన భారత్ ఈసారి రజతంతో సరిపెట్టుకుంది. ఆదివారం జరిగిన ఓపెన్ సెక్షన్ ఆఖరి రౌండ్ తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో భారత్.. హంగేరితో మ్యాచ్‌ను 2-2తో డ్రాగా ముగించింది. ఉజ్బెకిస్థాన్ జట్టు తమ చివరి మ్యాచ్‌లో 2.5-1.5తో ఉక్రెయిన్‌పై గెలిచి స్వర్ణం నెగ్గింది. ఆ జట్టు ఖాతాలో మొత్తంగా 20 పాయింట్లుండగా భారత్ 18 పాయింట్లతో నిలిచింది. ఇక అమ్మాయిల విభాగంలో 3-1తో చైనాను ఓడించినా కాంస్యంతోనే సంతృప్తి పడాల్సి వచ్చింది. విమెన్స్ కేటగిరీలో చైనాకు గోల్డ్, కజకిస్థాన్‌కు సిల్వర్ దక్కాయి.

### ఒక్కరోజులో మూడు మ్యాచ్‌లా?..

### ఆసియా క్రీడల నిర్వాహకులపై సింధు ఫైర్..!

ఆసియా క్రీడల్లో పతకం గెలవాలనుకున్న పీవీ సింధ కల చెదిరింది. క్వార్టర్ ఫైనల్లో ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించిందీ తెలుగు తేజం. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో చెన్ యుఫీ(చైనా) చేతిలో కంగుతిన్న సింధు నిర్వాహకులపై మండిపడింది. ఒక్కరోజులో మూడు మ్యాచ్‌లు ఏంటీ? అసలు ఇదేం షెడ్యూల్? అంటూ ఫైర్ అయిందీ ఒలింపిక్ విజేత. అంతేకాదు కోర్టులో రివ్యూ కెమెరాలు లేకపోవడాన్ని కూడా సింధు తప్పుపట్టింది. జపాన్‌లోని ఐచీ నగోయలో జరుగుతున్న 18వ ఆసియా క్రీడల్లో పీవీ సింధు పోరాటం ముగిసింది. మహిళల సింగిల్స్‌లో ఫేవరెట్‌గా బరిలోకి దిగిన సింధు క్వార్టర్ ఫైనల్లోనే వెనుదిరిగింది. ఆదివారం చైనా షట్లర్ చెన్ యుఫీపై 21-11తో తొలి సెట్ గెలుపొందిన సింధు ఆ తర్వాత తడబడింది. నాలుగో సీడ్ ధాటికి వరసగా రెండు సెట్లను 18-21, 10-21తో కోల్పోయిన తెలుగుతేజం టోర్నీ నుంచి వైదొలిగింది. అయితే.. బిజీ షెడ్యూల్ కారణంగా సరిపోను మ్యాచ్ సన్నద్ధత లేకపోవడం వల్లనే తాను ఓటమి పాలయ్యానని సింధు వాపోయింది. భారత స్టార్ ఒక్క రోజులనే మూడు మ్యాచ్‌లు ఆడింది. శనివారం ఉదయం 12:07 గంటలకు రెండో మ్యాచ్ ఆడిన తను.. ఆదివారం చెన్ యుఫీతో క్వార్టర్ ఫైనల్ కోసం కోర్టుకు వచ్చేసింది. దాంతో.. తీరిక లేకుండా ఆడడం, నిద్ర లేకపోవడానికి తోడు సరైన నిర్వహణ లోపించడం కారణంగా పతకం చేజారిందని సింధు తెలిపింది.

అసలు ఇదేం షెడ్యూల్? అంటూ ఫైర్ అయిందీ ఒలింపిక్ విజేత. అంతేకాదు కోర్టులో రివ్యూ కెమెరాలు లేకపోవడాన్ని కూడా సింధు తప్పుపట్టింది. జపాన్‌లోని ఐచీ నగోయలో జరుగుతున్న 18వ ఆసియా క్రీడల్లో పీవీ సింధు పోరాటం ముగిసింది. మహిళల సింగిల్స్‌లో ఫేవరెట్‌గా బరిలోకి దిగిన సింధు క్వార్టర్ ఫైనల్లోనే వెనుదిరిగింది. ఆదివారం చైనా షట్లర్ చెన్ యుఫీపై 21-11తో తొలి సెట్ గెలుపొందిన సింధు ఆ తర్వాత తడబడింది. నాలుగో సీడ్ ధాటికి వరసగా రెండు సెట్లను 18-21, 10-21తో కోల్పోయిన తెలుగుతేజం టోర్నీ నుంచి వైదొలిగింది. అయితే.. బిజీ షెడ్యూల్ కారణంగా సరిపోను మ్యాచ్ సన్నద్ధత లేకపోవడం వల్లనే తాను ఓటమి పాలయ్యానని సింధు వాపోయింది. భారత స్టార్ ఒక్క రోజులనే మూడు మ్యాచ్‌లు ఆడింది. శనివారం ఉదయం 12:07 గంటలకు రెండో మ్యాచ్ ఆడిన తను.. ఆదివారం చెన్ యుఫీతో క్వార్టర్ ఫైనల్ కోసం కోర్టుకు వచ్చేసింది. దాంతో.. తీరిక లేకుండా ఆడడం, నిద్ర లేకపోవడానికి తోడు సరైన నిర్వహణ లోపించడం కారణంగా పతకం చేజారిందని సింధు తెలిపింది.